ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

శనివారం 09.08.2025 | సంపుటి : 12 సంచిక : 21 | పేజీలు : 12 వెల : రూ. 4/-








తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్


## అమెరికా నుంచి ఆయుధ కొనుగోలు ఆపలేదు

'రాయిటర్స్' కథనాన్ని తోసిపుచ్చిన భారత రక్షణ శాఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికా సుంకాలకు ప్రతి స్పందనగా ఆ దేశం నుంచి ఆయుధాలు, విమానాల కొనుగోలు ప్రణాళికను భారత్ తాత్కాలికంగా నిలిపివేసిందంటూ వచ్చిన వార్తలపై రక్షణ శాఖ స్పందించింది. ఈ అంశంపై 'రాయిటర్స్' ప్రచురించిన వార్తా కథనాన్ని మిగతా 9లో..

## మెడికల్ కాలేజీలో గంజాయి విక్రయించింది వైద్య విద్యార్థులే..



మెడిసిటీ వైద్యకళాశాల కేసులో వెలుగులోకి కొత్త కోణం

మేడ్చల్(జనంసాక్షి):మేడ్చల్ మెడిసిటీ మెడికల్ కళాశాలలో గంజాయి కేసులో కొత్త కోణం బయటపడింది. మూడేళ్లుగా కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థులు కూడా గంజాయిని విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని హైదరాబాద్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. డ్రగ్స్‌పై మిగతా 12లో..

## హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో సుప్రీం వెనక్కి..



ఉత్తర్వులను ఉపసంహరించుకున్న అత్యున్నత ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి):హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టు కు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన మిగతా 12లో..



## తెలంగాణవ్యాప్తంగా ఆవరించిన 'క్యుములోనింబస్'

- భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో ఈ ప్రభావం కొనసాగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని మిగతా 2లో..

# వరదలపై సీఎం సమీక్ష

## శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- ఓఆర్ఆర్ వరకు వరదముప్పు తొలగించాలి
- ఆ నీరంతా మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- చెరువులు, నాలాలు, కాలువలన్నీ నదికి అనుసంధానించాలి
- నగరంలో వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): నగరంలో వర్షాలు, వరదల ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఆరా తీశారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లో తలెత్తిన పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహానికి అడ్డంకుల వల్లే ఈ దుస్థితి తలెత్తుతోందని అధికారులు వివరించారు. ఓఆర్ఆర్ వరకు వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వరదనీరంతా మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చెరువులు, నాలాలు, కాలువలన్నీ మూసీకి అనుసంధానించాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల వెడల్పు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.



> 6 ఓఆర్ఆర్ వరకు వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసు కోవాలి వరద నీరంతా మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. చెరువులు, నాలాలు, కాలువలన్నీ మూసీకి అనుసంధానించాలి.చెరువుల పునరుద్ధరణ, నాలాల వెడల్పు పూర్తి చేయాలి. చెరువుల పునరు ద్ధరణ, నాలాల వెడల్పు త్వరగా పూర్తి చేయాలి.
> – సీఎం రేవంత్ రెడ్డి



ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పున:ప్రారంభంపై నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

# ఎల్ఎస్‌బీసీకి అత్యంత ప్రాధాన్యం

## వీలైనంత త్వరగాపున:ప్రారంభించండి: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

- పనులు పూర్తికాకపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది
- మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు
- నీటిపారుల అధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి):ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు– చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వాలి

- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కేసీఆర్ ఖాతాలోకి..
- అత్యధికంగా ట్యాపింగ్ జరిగింది నా ఫోనే..
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- సిట్ విచారణ అనంతరం మీడియాతో కేంద్రమంత్రి బండి

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని మిగతా 2లో..

## బండి సంజయ్.. నిరూపించు

- కేటీఆర్ ప్రతిసవాల్

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోం శాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. "ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు మిగతా 2లో..



# ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం

## బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

- వెంటనే దేశ ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- నా ఆరోపణలపై ఈసీకి మౌనమెందుకు?
- బెంగళూరు సమావేశంలో రాహుల్ విమర్శలు

బెంగళూరు(జనంసాక్షి): ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు– ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన మిగతా 2లో..



## అభ్యంతరాలుంటే త్వరగా చెప్పండి

- ఎందుకు ఆలస్యం చేస్తున్నారు
- రాహుల్‌కు ఈసీ ప్రశ్న వార్త 2లో

## కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ పూర్తి నివేదిక ఇవ్వండి

- సీఎస్‌కు హరీశ్‌రావు వినతి



హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావును మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి మిగతా 2లో..

## మాతో ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

- 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్(జనంసాక్షి): బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. మిగతా 2లో..



# మురికివాడల్లోని పేదలకూ ఇందిరమ్మ ఇండ్లు

## కట్టించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

ప్రతీ నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నాం • కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం
ప్రతీ పథకం వెనకా అదే బాగోతం • బీఆర్ఎస్ పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు
ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం • ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో మంత్రి విమర్శలు


వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి): రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మిగతా 2లో..

## భారత్‌లో పర్యటించండి

పుతిన్‌కు మోదీ ఆహ్వానం

ట్రంప్ టారిఫ్‌ల వేళ.. ప్రధానికి రష్యా అధ్యక్షుడి ఫోన్

మాస్కో(జనంసాక్షి):రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీ కి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం మిగతా 2లో..





## ఎస్‌సీవో సదస్సులో పాల్గొనండి

మోదీకి చైనా ఆహ్వానం

బీజింగ్(జనంసాక్షి):ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ సిద్ధమవుతున్నారనే వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో మిగతా 2లో..

# భారత్‌పై సుంకాల విషయంలో వాణిజ్య చర్చలుండవు

## విషయం కొలిక్కి వచ్చేంత వరకూ ఆ దిశగా పురోగతి ఉండదు



రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయి
- మరోసారి స్పష్టం చేసిన ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి): భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మిగతా 2లో..

## 'ఉజ్వల' కొనసాగింపు

- సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..
- మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు



2లో..

## 'ఉజ్వల' కొనసాగింపు

**సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..**

**ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు కేటాయించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్.. ఇందుకోసం రూ.4,200 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది. దీన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొనసాగించేందుకు కేంద్రం నిర్ణయించగా.. దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాంకేతిక విద్యా అభివృద్ధి పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.4,200 కోట్లు కేటాయించింది. 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీనిని అమలు చేయనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా.వీటితోపాటు అస్సాం, త్రిపురలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో మరక్కానం-పుదుచ్చేరి నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో సుప్రీంకోర్టు వెనక్కి

**- ఉత్తర్వులను ఉప సంహరించుకున్న అత్యున్నత ధర్మాసనం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టు కు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది.సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకుముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు.ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రిటైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## భారత్‌లో పర్యటించండి

చేసి నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఎల్‌ఎస్‌బీసీకి అత్యంత ప్రాధాన్యం




సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని, ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది.

## ముఠికివాడల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బిహెచ్ కె ఇండ్ల పంపిణీ కార్యక్రమం హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలోని ఆడిటోరియంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేయగా, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కంప్యూటర్ బటన్ ఆన్ చేసి ర్యాండమైజ్ లో లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన వద్దకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారని అన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. పేదవారి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కట్టిన ఆరు సంవత్సరాలైన గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రైమ్ ల్యాండ్ అని, జీవనోపాదికి అన్ని ఆ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఇంకా అర్హులైన పేదవారికి స్లమ్ ఏరియాలో ఉంటున్న వారికి కూడా కేటాయిస్తామని, అలాంటి వారి జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇండ్లను కేటాయిస్తామన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరాభివృద్ధికి ఇది ఒక మైలురాయని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ని 18 నెలల్లో చేసి చూపించారని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని అభివృద్ధి కి ఎమ్మెల్యేలు గా కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 592 చదరపు అడుగుల విస్తీర్ణంలో 592 ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. అత్యంత విలువైన స్థలంలో ఇండ్లను నిర్మించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ పూర్తి నివేదిక ఇవ్వండి

సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## మాతో ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా ఆవరించిన క్యుములోనింబస్

తెలిపింది. ఈ జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు శనివారం వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇదే పరిస్థితులు 11వ తేదీ వరకు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఎస్‌సీవో సదస్సులో పాల్గొనండి

భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

# ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం



హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌పై సుంకాల విషయంలో వాణిజ్య చర్చలుండవు

మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

**ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలో మోదీకి చెబుతా: నెతన్యాహు**

**టెల్‌అవీవ్(జనంసాక్షి):**అమెరికా దిగుమతి చేసుకునే భారత ఉత్పత్తులపై డొనాల్డ్ ట్రంప్ భారీ స్థాయిలో సుంకాలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 50శాతం సుంకాలు విధించిన ఆయన.. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపకపోతే వీటిని మరింత పెంచుతామని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడితో ఎలా డీల్ చేయాలో ప్రధాని మోదీకి కొన్ని సలహాలు ఇస్తానని అన్నారు. "ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్.. ఇద్దరూ నాకు ప్రియమిత్రులే. ట్రంప్‌తో వ్యవహరించే విషయంలో మోదీకి కొన్ని సలహాలు ఇస్తా. అయితే, ఆ విషయాన్ని వ్యక్తిగతంగా మాత్రమే చెబుతా" అని నెతన్యాహు పేర్కొన్నారు. భారత్‌కు చెందిన జర్నలిస్టుల బృందంతో ఇటీవల మాట్లాడిన ఆయన, త్వరలోనే భారత్‌లో పర్యటించాలన్న తన ఆసక్తిని వ్యక్తపరిచారు. అమెరికా - భారత్‌ల సంబంధాలు చాలా దృఢంగా ఉన్నాయని పేర్కొన్న నెతన్యాహు.. సుంకాల సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఆ రెండు దేశాలు తమకు మిత్రదేశాలు అయినందున ఆ పరిష్కారం ఇజ్రాయెల్‌కు కూడా మేలు చేస్తుందన్నారు. ఉగ్రవాదం విషయంలోనూ భారత్‌తో కలిసి పనిచేస్తామని, నిఘా సమాచారాన్ని పంచుకుంటామన్నారు. ఇజ్రాయెల్‌లోని భారత రాయబారి జేపీ సింగ్‌తోనూ గురువారం సమావేశమైన నెతన్యాహు.. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించినట్లు సమాచారం.

**రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోబాల్ భేటీ**

గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభ్యంతరాలుంటే త్వరగా చెప్పండి

న్యూఢిల్లీ(జనంసాక్షి):భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న సంచలన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. బిహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగిస్తున్నామని తాము ఆగస్టు 1న ప్రకటన విడుదల చేసినా.. మార్పులు చేర్పులపై ఇప్పటివరకు ఏ పార్టీ తమను సంప్రదించలేదని ఈసీ స్పష్టం చేసింది. ఓట్ల తొలగింపుపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ముసాయిదాపై ఇంతవరకు ఎటువంటి అభ్యంతరాలు నమోదు చేయలేదని పేర్కొంది. అభ్యంతరాలు చెప్పడానికి ఆయన ఎందుకింత ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించింది. తాము విడుదల చేసిన ఓట్ల తొలగింపు ముసాయిదాపై తన అభ్యంతరాలను రాహుల్ గాంధీ ఇప్పుడు కాకుండా ఎప్పటిలాగే బిహార్ ఎన్నికలు పూర్తయ్యాక మాత్రమే ఇస్తారేమోనని ఈసీ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో జరిగిన ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని హెచ్చరించిన అనంతరం ఈసీ ఈ వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ రాహుల్‌ను సవాల్ చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. మహారాష్ట్ర, హరియాణా మొదలైన ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్న వెంటనే ఈసీ ఆ విషయంలో దర్యాప్తు చేయడం మానేసి.. రాహుల్‌గాంధీ

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వాలి

విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు.. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజాయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయి స్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు.

## బండి సంజయ్.. నిరూపించు

హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచు కున్నారు." అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీసులు పంపుతానని హెచ్చరించారు.

# మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా ఈసీ

- బీజేపీకి అనుకూల పరిస్థితులు ఉన్న ప్రతిచోటా ఓట్ల తొలగింపు
- ఇప్పటికే బీహార్లో 62లక్షల ఓట్లు గల్లంతు
- ఈ ప్రక్రియతోనే ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడీ ప్రధానిగా ఉన్నారు
- సీపీఐ(ఎం) నిరసన కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




హైదరాబాద్ (జనంసాక్షి) : మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా ఎన్నికల కమిషన్ (ఈసీ) పనిచేస్తున్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్లో ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను వ్యతిరేకిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన నిరసన సభలో వీరయ్య మాట్లాడుతూ బీహార్లో అక్రమంగా, అప్రజాస్వామికంగా 62లక్షల ఓటర్లను రకరకాల పేరుతో తొలగించే ప్రక్రియకు ఈసీ ఒడిగట్టిందని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(సర్) పేరుతో ఒక్క నెలలోనే ఇన్ని ఓట్లను తొలగించిందని తెలిపారు. నిరుపేదలు, అసంఘటిత కార్మికులు, గ్రామీణ పేదలను ఓటర్ల లిస్టులో నుంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకి ఓట్లు పడవని భావించిన ప్రతీ చోటా ఏదో ఒక పేరుతో వాళ్ల ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఇది అప్రజాస్వామిక చర్య అనీ, అందుకే సీపీఐ(ఎం) దీన్ని వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ప్రతి పక్ష పార్టీలన్నీ కూడా వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. అయినా మోడీ ప్రభుత్వానికి ఏజెంటుగా వ్యవహరిస్తూ, ఊడిగం చేస్తున్న ఈసీ ఉలుకూ పలుకు లేకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇదోక కుట్ర పూరితమైన ప్రక్రియ అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడీ.. ప్రధాన మంత్రి స్థానంలో ఉన్నారనే విషయాన్ని అనేక ఆధారాలు బట్టబయలు చేస్తున్నాయని వివరించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈసీ బీజేపీకి తొత్తుగా మారటం వల్ల, మోడీకి ఏజెంటుగా వ్యవహరించటం వల్ల ఐదు కోట్ల ఓట్లు పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు అదనంగా ఉన్నాయని తెలిపారు. ఇది ఎన్నికల కమిషన్ ప్రకటించిన లెక్కేనని గుర్తు చేశారు. పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు ఎలా ఎక్కువగా ఉంటాయో.. ఈసీ సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నదని విమర్శించారు. ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కించిన ఫలితంగా బీజేపీకి 70సీట్లు తోడయ్యాయని తెలిపారు. అదనపు ఓట్లు ఎక్కడ పోలయ్యాయో అక్కడ బీజేపీ గెలిచిందని గుర్తు చేశారు. ఓటింగ్ ముగిసే సమయానికి ప్రకటించిన పోలైన ఓట్ల సంఖ్యకు తుది సంఖ్యకు చాలా తేడా ఉందని చెప్పారు. దేశ చరిత్రలో 1.2 శాతం మించి తేడా లేదని తెలిపారు. కానీ.. ఈసీ మోడీ జేబు సంస్థగా మారిన తర్వాత పది శాతం వరకు తేడా వచ్చిందని గుర్తు చేశారు. 24గంటల్లో తేల్చాల్సిన పోలింగ్ లెక్కలకు పది రోజుల సమయం తీసుకుంటున్న నియోజక వర్గాలు, రాష్ట్రాలున్నాయని వివరించారు. ఈ విషయం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హర్యాణా, యూపీలో రుజువైందని గుర్తు చేశారు. మహారాష్ట్రలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు మధ్య ఐదు మాసాల్లో కోటి ఓట్లు పెరిగాయని చెప్పారు. ఆయా నియోజక వర్గాల్లో జరిగిన తంతంగాన్ని వెల్లడించాలనీ, సీసీపుటేజీలను బైటపెట్టాలని ప్రతిపక్ష పార్టీలన్నీ డిమాండ్ చేసినా పట్టించుకోవటం లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పద్దతి ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్లో బీజేపీ ఓడిపోబోతున్నదనే సంకేతాలతో సర్ పేరుతో 2003 తర్వాత ఓటర్లుగా ఉన్నవారి బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలంటున్నారనీ, అంతటితో ఆగకుండా వాళ్ల తల్లి దండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలను అడుగుతున్నారని తెలిపారు. సాధారణ వ్యవసాయ, అసంఘటిత కార్మికులకు బర్త్ సర్టిఫికెట్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. బీజేపీ అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలిస్తే దేశంలో ఒక భయానక పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కేవలం బీహార్కు సంబంధించిన విషయంగానే చూడొద్దని సూచించారు. రానున్న కాలం గడ్డు కాలంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలకు, ప్రజాస్వామిక వాదులపైనా ఉందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం వెంకటేశ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, రాష్ట్రకమిటీ సభ్యులు ఎంవీ రమణ, పి. ఆశయ్య, భూపాల్, బాబూరావు, నగర నాయకులు ఎం శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రావు, మహేందర్, ఎం. దశరథ్, ఆర్ వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా నాయకులు చంద్రమోహన్, కవిత, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు



హైదరాబాద్, ఆగస్ట్8 (జనంసాక్షి) : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

## హుడా పార్క్‌కు పూర్వకళ

- నాడు దుర్గంధం... నేడు ఆహ్లాదం
- 20 రోజుల్లోనే యుద్ధప్రాతిపదికన క్లీన్ లేక్ గా అవతరణ
- మేయర్ దత్తతతో మారిన రూపు రేఖలు
- స్థానిక ప్రజల హర్షం



హైదరాబాద్, ఆగస్ట్ 08 (జనంసాక్షి) : హుడా పార్క్ (లంగర్ హౌస్ లేక్)కు పూర్వ వైభవం సంతరించుకుంది. చెత్త, వ్యర్థాలతో నిండిన ఈ లేక్ ను మేయర్ గద్వాల విజయలక్ష్మి క్లీన్ లేక్ గా తీర్చిదిద్దారు. గతంలో వ్యర్థాలతో నిండి , దుర్గంధం వెదజల్లే ఈ చెరువును గతంలో మేయర్ దత్తత తీసుకున్నారు. లేక్ ను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతానని దత్తత తీసుకున్న సమయంలో ప్రజలకు మేయర్ హామీ ఇచ్చారు. చెప్పినట్లుగానే లేక్ పై మేయర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎఫ్‌టీసీ పనులు జరిగేలా చూసారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి కేవలం 20 రోజుల్లోనే క్లీన్ లేక్ గా తీర్చిదిద్దారు. ప్రస్తుతం లేక్ నీటితో కళకళలాడుతూ..పరిశుభ్రంగా దర్శనమిస్తుంది. లేక్ వెంబడి ఆహ్లాదం నెలకొంది. ఇచ్చిన హామీ మేరకు మేయర్ క్లీన్ లేక్ గా హుడా పార్క్ తీర్చిదిద్దడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం ప్రజావాణిలో 199 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్



హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 199 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 55, రెవెన్యూ శాఖకు సంబంధించి 19, మున్సిపల్ శాఖకు 19, ప్రవాసి ప్రజావాణికి 02, ఇందిరమ్మ ఇండ్ల కోసం 54 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 50 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## జీవో 34 పట్ల దివ్యాంగుల ఉద్యోగుల సంఘం హర్షం



వరంగల్ (జనం సాక్షి) : రాష్ట్ర డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిం చిన మేరకు 70% పైగా వైకల్యం ఉన్న దివ్యాంగ ఉద్యోగ ఉపా ధ్యాయులకు సాధారణ బదిలీల నుండి మినహాయిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 34ను విడుదల చేసినందుకు సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల ఉద్యోగ సంఘం అధ్యక్షులు బిల్ల మహేందర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కొల్లు నర్సమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో వారు ప్రభుత్వానికి, గౌరవ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులకు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం బదిలీలలో ప్రాముఖ్యత పొందడానికి 40 శాతం వైకల్యాన్ని బెంచ్ మార్క్‌ను పరిగణనలోకి తీసుకుని అవకాశం కల్పించాలని అసోసియేషన్ పక్షాన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.వాసుదేవరెడ్డి, బోనగిరి రాములు, బాధ్యులు పి.రాధిక, బి.ఉమారాణి, ఏ.స్వరూప, పి.వేంకటేశ్వర్లు, సిహెచ్.రాజమౌళి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా

# మంత్రి సీతక్క శుభాకాంక్షలు



హైదరాబాద్ (జనంసాక్షి) : అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని యావత్ ప్రపంచం ఆగస్టు 9న ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ఆదివాసీ గిరిజన సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు ఈ దేశంలో అత్యంత పురాతన జీవన సాంకేతికతను, విలువలతో కూడిన జీవన ధోరణిని కొనసాగిస్తున్నవారు అని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమైన జీవనశైలి, సమూహ జీవనం, సాంస్కృతిక వైవిధ్యం ఆదివాసీల ప్రత్యేకత అని కొనియాడారు. వారి చరిత్రను, వారసత్వాన్ని కాపాడుకోవడమే కాదు, వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు విద్య, వైద్యం, ఉపాధి, జీవనోపాధిలో సాధికారత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ, ప్రతి రంగంలో ఆదివాసీలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇలాంటి దినోత్సవాలు కేవలం ఒక వేడుకకే పరిమితం కాకుండా, ఆదివాసీల హక్కుల కోసం, భవిష్యత్ తరాలకు చైతన్యం పెంచే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు.

# దేశం నడిచిన నేత దేశాన్ని నడపబోతున్న నేత

- త్వరలో నా పుస్తకావిష్కరణ




హైదరాబాద్ (జనంసాక్షి) : దేశం నడిచిన నేత దేశాన్ని నడపబోతున్న నేత రాహుల్ గాంధీ అని టీపీసీసీ లీగల్ సెల్ లా, హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ అక్కల తిరుపతి వర్మ తెలిపారు. ప్రస్తుతం భారత దేశ రాజకీయాల్లో ఎక్కువ సత్యం మాట్లాడుతూ రాహుల్ ఎక్కువ ద్వేషానికి గురవుతున్నాడని, అచ్చు ఈ దేశ బహుజన నాయకులలాగే అయినా మాట్లాడాల్సిన సత్యాన్ని మాట్లాడడం మాత్రం ఆయన మానడని తెలిపారు. రాహుల్ భారత్ జోడో" యాత్ర భారత్ న్యాయ్ యాత్ర దేశ రాజకీయ చిత్ర పటాన్ని మార్చిన, మార్చబోతున్న యాత్ర అని, కాంగ్రెస్ వ్యక్తిత్వం కన్నా రాహుల్ వ్యక్తిత్వం చెప్పుకోతగ్గది... తన తండ్రి మరణానికి కారణమైన వాళ్ళను క్షమించే ఆయన గొప్ప గుణాన్ని పొగడకుండా ఎలా ఉండగలమని పేర్కొన్నారు. మీడియా నెగెటివ్ ట్రోలింగే కానీ ప్రజలకు రాహుల్ మీద నెగెటివ్ అప్రోచ్ లేదని, రాహుల్ రే ఆఫ్ హోప్ ఆఫ్ దిస్ కంట్రీ అని పేర్కొన్నారు. రాహుల్ కి మీడియా ప్రచారం చేసినట్లుగా కాదని, దేశంలో ఉన్న అన్ని అంశాల పట్ల ఆయనకు ఒక స్పష్టమైన అవగాహన ఉందని, అర్థం చేసుకునే భారతీయత ఉందని, గోల్డెన్ స్పూన్ తో పుట్టినా ఈ దేశ మట్టిని ఇష్టపడే వ్యక్తిత్వం ఉందని తెలిపారు. 'అహంకారి కాదు. అధికార దర్పము లేదు. అధికారకాంక్ష ఎంత మాత్రమూ లేదు... కాంగ్రెస్‌ను గాంధీయేతర కుటుంబం చేతిలో పెట్టడానికి ఈ దేశంలో యువ నాయకత్వాలను ప్రోత్సహించడానికి రాహుల్ కి ఎటువంటి అభ్యంతరము లేదు. రెండు సార్లు ప్రధానమంత్రి పదవి వదులుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని విషయమే అవుతుంది. డిమానిటైజేషన్, జిఎస్టి, రైతు నల్ల చట్టాలు, ప్రైవేటీకరణ, భారతీయ మత రాజకీయాలు, పెగాసస్ లాంటి విషయాల్లో రాహుల్ దృష్టి దృక్పథం డైనమిజం ఈ దేశ ప్రజలందరూ చూశారు.. ఇప్పుడు ఈవీఎంలకు వ్యతిరేకంగా ఆయన చేస్తున్న పోరాటం.. ఇటీవల కాలంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు.. మొన్నటికి మొన్న భారత్ పాక్ విషయంలో ట్రంప్ జోక్యం.. వీటన్నిటిని కడిగి పడేస్తూ దేశం మాత్రమే ముఖ్యమని రాహుల్ గాంధీ దేశానికి భరోసాగా నిలుస్తున్న విషయాలు..ఇక కుల జన గణన విషయంలో రాహుల్ పట్టుదల దేశానికే పెద్ద హోప్.. ఈ దేశంలో అత్యధికులైన బహుజన గొంతుకగా రాహుల్ ఇచ్చిన భరోసాను అంతే కమిటెడ్‌గా తీసుకుని తెలంగాణలో కుల జన గణన చేపట్టిన రాహుల్, రేవంత్‌లు ఈ దేశానికి రేర్ ఐకాన్స్‌గా నిలబడ్డారని, అన్నింటి అంశాల ప్రాతిపదికగా ఈ పుస్తకాన్ని వెలువరుస్తున్నానని తెలిపారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



కోటపల్లి ఆగస్టు 8 (జనంసాక్షి) : వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి తో కలిసి సందర్శించి మందుల నిల్వలు, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరం అయిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. బొప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు అంశాలను పరిశీలించి అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించి జ్వర పీడితులను గుర్తించి తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సర్వాయిపేట గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, మూత్రశాలలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలు వినియోగించాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు పై బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహారం నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్

- కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- తెలుగింటి ఆడబిడ్డలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలుగురాష్ట్రాల్లోని ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కాచెల్లెళ్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం మొదటినుంచి మహిళల పక్షపాతి అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలోని కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పథకాల్లో ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మహిళా సాధికారత కోసం ద్వాక్రా ఆడబిడ్డలకు వడ్డీల్లేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళలకు అన్నివేళలా, అన్నివిధాలా అండగా ఉంటానని రక్షాబంధన్ సందర్భంగా హామీ ఇస్తున్నానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## తిరుపతిలో ఆటో డ్రైవర్ దాష్టీకం

తిరుమల, ఆగస్ట్ 8(జనంసాక్షి) : తిరుపతి రైల్వే స్టేషన్‌లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళుతుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# కుల వివక్ష, స్త్రీ పురుష వివక్ష ఊరకే పోతుందా?




### అన్నీ ఆర్థిక సంబంధాలే నిర్ణయిస్తాయా?

కుల వివక్ష స్త్రీ పురుష వివక్ష సమాజంలో తరతరాలుగా పాతుకొని పోయి ఉన్నది. బీసీలకు జనాభా ననుసరించి అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కావాలనే న్యాయమైన డిమాండును మతం పేరిట, సనాతన ధర్మం పేరిట ఎలా వ్యతిరేకిస్తున్నారో చూడవచ్చు. నేటి పాలకుల కన్నా ఆంగ్లేయ పాలకులు ఎంతో ఉదారంగా ఉన్నారని 1932 లోనే ఎస్సీలకు రిజర్వ్డ్ సీట్లు ఏర్పాటు చేయడం చెప్తుతున్నది. ఈ వివక్ష మూలాలు ఎక్కడ ఉన్నాయి, ఎలా తెలగించుకోవాలో తెలుసుకోవడం అవసరం. జీవితంలో ఏది సత్యం? ఏది అసత్యం? ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ముందుకు సాగాలి. సత్యాలు అసత్యాల మధ్య జీవితాలు సాగిపోతున్నాయి. నిపుణులైన వారిని అడిగితే తాను చెప్పిందే సత్యం అంటారు. అట్లా ఓ పది మంది వరుసగా చెట్ల కింద చెట్టు చుట్టు కట్టిన గద్దెల మీద కూర్చున్నారు. ఎవరి శిష్యులు వారి దగ్గర గురువులు చెప్పింది వింటున్నారు. ఎవరెవరు ఏం చెప్తున్నారో తెలుసుకుందామని ఒక యువతీ యువకుల బృందం బయలు దేరింది.

1. ఒకటో గురువు ఇలా చెప్పాడు: ఈ జన్మ పూర్వ జన్మ ఫలం. గత జన్మలో చేసిన పుణ్యం ననుసరించి ఈ జన్మలో సుఖ ఏ పుణ్యం అది ఎవరి ఇంట, ఏ కులంలో, ఏ మతంలో ఏ దేశంలో పుట్టాలో నిర్ణయమైతది. అంతా కర్మ పూర్వజన్మల ఫలం. ఈ జన్మలో పుణ్యం చేసుకుంటే వచ్చే జన్మలో మంచి జన్మ లభిస్తుంది. ఇలా కర్మ పూర్వ జన్మలను బట్టి మానవ సంబంధాలు నిర్ణయమవుతాయి. అన్నాడు.
2. మరో గురువు దగ్గర వెళ్తే ఆయన ఇలా అన్నాడు. స్త్రీ పురుష సంబంధాల్లో మనిషి జన్మ ఎత్తుతారు. తల్లి కడుపులో జీవం పోసుకొని పుడుతారు. రక్త సంబంధాలు, మానవ సంబంధాలను నిర్ణయిస్తాయి. ఏ కులంలో పుడితే, ఆ కులం, ఏ ప్రాంతంలో ఏ భాషలో, ఏ ఇరుగు పొరుగులో పెరిగితే ఆ రకమైన మానవ సంబంధాలు ఏర్పడుతాయి అన్నాడు.
3. మరో గురువు మనిషి ఎక్కడ పుట్టినా తన తత్వం, ఆసక్తి, అభిరుచుల ననుసరించి మానవ సంఘాలు స్నేహాలు ఏర్పరుచుకుంటారు అన్నాడు.
4. మరో గురువు మనిషి సంఘజీవి. ఈ జన్మలో కర్మల వల్ల మంచి చెడు ఫలితాలు కలుగుతాయి. ప్రేమ ప్రేమలను సృష్టిస్తది. విద్వేషం ద్వేషాన్ని సృష్టిస్తుంది. ఇలా మీ చర్యను బట్టే రోపఫలం వుంటుంది. ప్రేమ కరుణ పరోపకారం, అష్టాంగ మార్గంలో జీవించాలి. సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, బుద్ధం శరణం గచ్ఛామి . విద్య, దర్మానుసారం మానవుల మధ్య సంబంధాలు ఏర్పడుతాయి అన్నాడు.
5. మరో గురువు మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే. ఈ ప్రేమలు, స్నేహాలు, రక్త సంబంధాలు, ఇరుగు పొరుగు సంబంధాలన్నిటిని ఆర్థిక సంబంధాలే నిర్ణయిస్తాయి అన్నాడు. ఇలా ఎవరు ఏది చదువుకున్నారో ఏది తెలుసుకున్నారో అదే సత్యం చెపుతూ వచ్చారు.
6. మరో గురువు ఇలా అన్నాడు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అనేవాడు మూర్ఖుడు. ప్రపంచంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కొందరు భావిస్తారు. ఆచరిస్తారు. చాలా తప్పు మనిషి తత్వం తెలిసిన వాడెవడూ ఆ మాట అనడు. అలా భావించేవారు డబ్బు మనుషులు. డబ్బే సర్వస్వం అని భావించే వారంతో డబ్బు యావగల గబ్బు మనుషులు వాళ్ళు చాలా తప్పుడు గల్లు తప్పుదారి పట్టించే వాళ్ళు. వాళ్ళు ఏమటారంటే నాలాగా సంపాదించు నీ పై ఉన్న కుల వివక్ష పోతుందంటారు. నాతో సమానంగా పని చేయి, సంపాదించు, మీ స్త్రీల పట్ల లింగ వివక్ష అణిచివేత పోతుందంటారు. ఇవన్నీ తప్పుడు భావాలు, తప్పుడు ఆలోచనలు. తప్పుడు మార్గంలోకి నడిపించే తప్పుడు సిద్ధాంతాలు అన్నాడు. వాళ్లతో సమానంగా ఆస్తి, అధికారం, విద్య జ్ఞానం, సంస్కారం సంపాదించినా కులం పట్ల, స్త్రీల పట్ల వివక్ష చిన్న చూపు పోయిందా? పోలేదు. అందువల్ల ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలను నిర్ణయిస్తాయి అనడం తప్పు. మానవ సంబంధాలను, విద్య , కులం, మతం, భాష వంటి అనేక అంశాలు నిర్ణయిస్తాయి అన్నాడు.
7. మరో గురువు ఇలా అన్నాడు. గత జన్మ, పునర్జన్మ అనేవేవీ లేవు. ఆత్మ పరమాత్మ, దేవుడు దయ్యం, స్వర్గం, నరకం, పాపం, పుణ్యం అన్నీ మానవులు సృష్టించిన కల్పనలే. స్వర్గంలో సుఖంగా ఉండేదైతే ఇప్పుడే చనిపో యి చేరుకోవచ్చు గద. చనిపోయిన వారి కోసం ఏడవడం ఎందుకు? చని పోయిన వారికి పెట్టే పిండాలు వారు తినేదైతే ఊరికి పోయే వారికి సద్ది కట్టుక పోవడం ఎందుకు? ఇంటికాడ పెడితే ఎక్కడ ఉన్నా అక్కడ కడుపు నిండుతది గద ! అవన్నీ మోసపు మాటలు అన్నాడు.
8. మరో గురువు యిద్దాగా తత్వవేత. నీ ఆలోచనలను అనుసరించి నీకు అవి లభిస్తాయి. కనక మంచి విషయాలు ఆలోచించు. ఇతరులకు మంచి చేయి. మీకు కూడ మంచి జరుగుతుంది. చావు పుటకల మధ్య నున్నదే జీవితం. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకో అన్నాడు. ఇలా రక రకాల సిద్ధాంతాలు, రక రకాల నమ్మకాలు. వాటి ననుసరించి వారి ఆచరణ, సంస్కృతి, సంస్కారం, సంబంధాలు ఏర్పడుతున్నాయి. అజ్ఞానికి మూలం అవిద్య. అవిద్యను తొలగించుకోవాలి.
9. అన్నిటికీ మూలం జీవితం. జంతువులు పక్షులు పశువులు కూడా తల్లి ప్రేమను కలిగి వుంటాయి. మనుషుల్లో కూడా తల్లి ప్రేమ మౌలికమైనది. తల్లి పాలిచ్చి పెంచుతుంది. ఆ తరువాత తండ్రి తదితరులు. ఆ తరువాత విద్య! ప్రేమ, కరుణ, స్నేహం, పరోపకారం, భద్రత, రక్షణ, సంస్కృతి, కళ లు, మానవీయ సంబంధాలు. ప్రకృతికి మనిషికీ- మనిషికీ మనిషికీ మధ్య మానవీయ వివేచన, సెంటిమెంట్లు మానవ సంబంధాలను నిర్ణయిస్తాయి. ఆవుకు దాని దూడకు, తల్లికి శిశువుకు గల సంబంధం అనిర్వచనీయ సంబంధం.
10. సేవలు, వస్తువుల సరుకులుగాలపరస్పరం మార్పిడి చేయడంలో ఆర్థిక సంబంధాలు ఏర్పడుతాయి. అంతేగాని మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలు కావు. తోటి మనిషి పట్ల స్పందించడం మానవ స్వభావం. అది పరిణామ క్రమంలో రూపొందుతూ వచ్చింది. అవే మానవీయ విలువలు సంస్కృతి. ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల ప్రకటన కు ఆర్థిక సంబంధాలనుతో పని లేదు.
11. మనిషి తత్వం ఎటువంటిదో చెప్పడానికి అనేక శాస్త్రాలు వచ్చాయి. మనుషుల మధ్య సంబంధంలో కులాన్ని బట్టి, వయసును బట్టి, స్త్రీ పురు ష భేదాలను బట్టి, అంతరాలు, అధికారం, విద్య, సంస్కారం, సంస్కృతి, సెంటిమెంట్లు ఏర్పడుతాయి. పరిస్థితులు మానవ సంబంధాల ను, భాషను, భావాలను, ఆచరణను నిర్దేశిస్తాయి.


అందువల్ల అసమానతలు తొలగిపోవడానికి, మానవీయ సంస్కృతి సంస్కారం అవసరం. ఆధిపత్యం వారసత్వం వారు వదులుకోకపోతే సంఘ ర్షణ అనివార్యమవుతుంది. అధికారం వచ్చినంత మాత్రాన, చదువుకు న్నంత మాత్రాన, డబ్బుసంపాదించినంత మాత్రాన కుల వివక్ష, స్త్రీల పట్ల వివక్ష పోలేదు. పోదు. సమ స్త వర్గ వర్ణ కుల లింగ జాతి మత భాష ఆధిపత్యా లు తొలగడానికి, వివక్ష అసమానతలు, దోపిడి, అణిచి వేత నిర్మూలించ డానికి ఆయా రంగాలన్నిటా, ఆయా కోణాలన్నిటా కృషి చేయడం అవసరం. ఆ కృషిని ఆయా రంగాల్లో సంస్కరణలు, సంఘ పునర్ని ర్మాణం, మానవ సంబంధాల పునర్ నిర్మాణం అంటారు. అందుకు కృషి చేసే వారిని సంఘ సంస్కర్తలు, యుగకర్తలు, సమాజ మార్గ దర్శులు అంటారు.



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫోః 8331966987

# గుడ్ ఎనర్జీ

## ఆరోగ్యాన్ని పర్యావరణం నించి వేరు చేయలేం!




డాక్టర్ కేయ్సా మీన్స్, శస్త్రచికిత్స నిపుణురాలు (ఎండీ), మరియు క్యాలీ మీన్స్ కలిసి రాశారు "%+శీశీస జుఅవతీస్త్రఎ%" అనే పుస్తకం సామాన్య పాఠకుల కోసం రచించిన ఒక శాస్త్రీయ, ఆచరణాత్మక రచన. ఈ పుస్తకం ఆరోగ్యాన్ని జీర్ణవ్యవస్థ, నరాల వ్యవస్థ వంటి విడివిడి భాగాలుగా కాకుండా, సమగ్రంగా అర్థం చేసుకోవాలని, జీవక్రియ శక్తి (మెటబోలిక్ ఎనర్జీ) చుట్టూ ఆరోగ్య సమస్యలను విశ్లేషిస్తుంది. ఆరోగ్యాన్ని వ్యక్తిగత బాధ్యతగా మాత్రమే చూడకుండా, వైద్య రాజకీయాలు, వర్గ సంఘర్షణలతో ముడిపడిన అంశంగా పరిగణిస్తూ, స్వయంప్రతిపత్తి ఉద్యమానికి శాస్త్రీయ ఆధారంగా నిలుస్తుంది. డాక్టర్ కేయ్సా మీన్స్ తన వైద్య అనుభవాల ద్వారా, ఆధునిక వైద్య వ్యవస్థ లోపాలను, సమాజంలోని ఆరోగ్య సంక్షోభాన్ని వివరిస్తూ, వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని తిరిగి తమ చేతుల్లోకి తీసుకోవాలని పిలుపునిస్తారు.

పుస్తకం నాలుగు భాగాలుగా విభజించబడింది, ఒక్కొక్క భాగం ఆరోగ్యం, సమాజం, ఆర్థిక విధానాలపై లోతైన చర్చను అందిస్తుంది. మొదటి భాగంలో, ఆధునిక వైద్య విధానం శరీరాన్ని గుండె, కాలేయం, మూత్రపిండాలు, మెదడు వంటి భాగాలుగా విడగొట్టి, లక్షణాలకు మాత్రమే చికిత్స చేస్తుందని, మూల కారణాలను నిర్లక్ష్యం చేస్తుందని రచయితలు విమర్శిస్తారు. ఉదాహరణకు, ఒక వ్యాధి వచ్చినప్పుడు, దాని లక్షణాలను తగ్గించడంపై దృష్టి పెడతారు కానీ, ఆ వ్యాధి ఎందుకు వచ్చిందనే మూల కారణాన్ని పరిశీలించరు. ఈ మూల కారణం "బాడ్ ఎనర్జీ" అని, ఇది జీవక్రియ (మెటబోలిజం) సరిగా పనిచేయకపోవడం వల్ల వస్తుందని వివరిస్తారు. సరైన పోషకాహారం లేకపోవడం, ఒత్తిడి, రసాయనాలు, కలుషిత వాతావరణం వంటివి జీవక్రియను దెబ్బతీస్తాయని, ఇవి డిప్రెషన్, డయాబెటిస్, గుండె జబ్బులు, మానసిక సమస్యలకు దారితీస్తాయని చెబుతారు. అధిక ప్రాసెస్డ్ ఫుడ్స్, క్లోరోవినైల్ ప్లాస్టిక్స్, రసాయనాలు వంటివి మైటోకాండ్రియాలను బలహీనపరుస్తాయని, ఇవన్నీ మార్కెట్ ఉత్పత్తులేనని రచయితలు గుర్తు చేస్తారు.

ఆధునిక వైద్య వ్యవస్థ లాభసాటిగా మారి, మూల కారణాలకు చికిత్స చేయకుండా, లక్షణాలపై మాత్రమే దృష్టి పెడుతుందని రచయితలు ఆరోపిస్తారు. వైద్య శిక్షణలో స్పెషలైజేషన్ వల్ల శరీరాన్ని భాగాలుగా చూడటం వలన సమగ్ర దృష్టి కోల్పోతున్నామని వివరిస్తారు. మందుల పరిశ్రమ డాక్టర్లను లాభాల కోసం వినియోగిస్తోందని, కొత్త మందులకు %ఖీణూ% ఆమోదం కోసం తప్పుడు మార్గాలను అనుసరిస్తోందని క్యాలీ మీన్స్ తన ఫార్మా అనుభవంతో వెల్లడిస్తారు. ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు, వైద్య సేవల ప్రైవటీకరణ వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందకపోవడం కూడా ఒక పెద్ద సమస్యగా ఉందని హైలైట్ చేస్తారు. కార్పొరేట్ హాస్పిటల్స్ జబ్బులను నయం చేయడం కాకుండా, మందులతో సాగించే వాణిజ్య వైద్యాన్ని ప్రోత్సహిస్తున్నాయని, శరీరాన్ని "లాభాల మార్గంగా" చూస్తున్నాయని విమర్శిస్తారు. "వైద్య వృత్తి వ్యాధులను పరిగణిస్తుంది, వ్యక్తుల జీవితాలను కాదు" అని రచయితలు స్పష్టం చేస్తారు.

రెండో భాగంలో, గుడ్ ఎనర్జీ సృష్టించడానికి ఆహారం, నిద్ర, వ్యాయామం, మనశ్శాంతి అవసరమని, కానీ మార్కెట్ వ్యవస్థ ఇవన్నీ హరిస్తోందని చెబుతారు. ఆహార పరిశ్రమ చక్కెర, విత్తన నూనెలు, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను ప్రోత్సహిస్తూ, మందుల పరిశ్రమ జీవనశైలి మార్పులకు బదులు జీవితాంతం మందుల వినియోగాన్ని పెంచుతోందని వివరిస్తారు. ప్రభుత్వ ఆరోగ్య విధానాలు వ్యాధులను ఆదాయంగా మార్చాయని, పౌష్టికాహారాన్ని అందుబాటులో ఉంచాల్సిన బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపిస్తారు. పర్యావరణ నాశనం కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని, శుద్ధమైన గాలి, నీరు, వెలుతురు ప్రజలకు అందుబాటులో లేకపోవడం, పేదలకు ఆరోగ్యకరమైన ఆహారం దొరకకపోవడం వంటి సమస్యలను చర్చిస్తారు. ఆధునిక నగర నిర్మాణం, ధరల విధానం, సబ్సిడీల కొరత వంటివి ఆరోగ్య సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయని విమర్శిస్తారు. "నిజమైన ఆరోగ్యాన్ని నేటి సమాజం నిర్మించలేదు, దాన్ని ధ్వంసం చేసింది" అని రచయితలు ఆవేదన వ్యక్తం చేస్తారు.

మూడో భాగంలో, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నాలుగు వారాల ప్రణాళికను సూచిస్తారు. జీవక్రియ గురించి జ్ఞానం పెంచుకోవడం, గ్లూకోజ్, నిద్ర వంటివి స్వయంగా పర్యవేక్షించడం, సహజ ఆహారం తీసుకోవడం, రిఫైన్డ్ చక్కెర, ప్రాసెస్డ్ గింజలు, వేయించిన నూనెలను మానేయడం, వ్యాయామం, ఒత్తిడి నిర్వహణ, సూర్యరశ్మి, ఆహార టైమింగ్‌లో కొత్త అలవాట్లను పెంపొందించుకోవాలని సలహా ఇస్తారు. ఈ ప్రయత్నం వ్యక్తిగతంగా మొదలై, సమిష్టిగా మారాలని, ఆరోగ్యాన్ని మార్కెట్ నుంచి వ్యక్తుల చేతుల్లోకి తీసుకురావాలని సంకల్పిస్తారు. ఈ ప్రణాళికలు శాస్త్రీయంగా, సూటిగా ఉండి, ఆచరణలో సులభంగా అమలు చేయదగినవిగా ఉన్నాయని రచయితలు నొక్కి చెబుతారు.


నాల్గో భాగంలో, ఈ పోరాటం కేవలం శారీరక స్థాయిలో కాదని, మార్కెట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగే ఒక ఆరోగ్య ఉద్యమమని చెబుతారు. రిఫైన్డ్ చక్కెరలు, ప్రాసెస్డ్ ధాన్యాలు, విత్తన నూనెలను తిరస్కరించి, రైతుల నుంచి శుద్ధమైన ఆహారం కొనమని, ఫిట్‌నెస్‌ను వ్యాపారంగా కాక అవసరంగా చూడమని సూచిస్తారు. వ్యక్తుల స్వభావాలను నిందించకుండా, వ్యవస్థాత్మక ఆరోగ్య సంక్షోభంపై దృష్టి పెడతారు. %ఖీణూ, ూహీూ, జణజ% వంటి సంస్థలు ఫార్మా కంపెనీలకు వత్తాసు పలుకుతున్నాయని, వైద్య విద్య వ్యాపార రూపంలోకి మారిందని, తప్పుడు ఆరోగ్య ప్రచారాలపై విమర్శిస్తారు. ఆరోగ్యాన్ని ఎవరు నిర్వచిస్తున్నారు, వారి వెనుక ఏ వర్గ శక్తులు ఉన్నాయనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఈ పుస్తకం ప్రయత్నిస్తుంది. "తప్పు వ్యక్తుల్లో లేదు, వ్యవస్థల తీరులో ఉంది" అని రచయితలు స్పష్టం చేస్తారు.

ఈ పుస్తకం ఆరోగ్యాన్ని స్వయంగా అర్థం చేసుకోవాలనుకునేవారు, ప్రాసెస్డ్ ఫుడ్స్, ఫార్మా ఆధిపత్యం నుంచి బయటపడాలనుకునేవారు, శరీర ప్రక్రియలను లోతుగా అవగాహన చేసుకోవాలనుకునేవారు, వ్యవస్థాగత విమర్శలతో కూడిన శాస్త్రీయ దృష్టిని ఆశించే పాఠకుల కోసం. ఇది శాస్త్రీయతకు ప్రామాణికత ఇస్తూనే, వ్యక్తులకు దిశానిర్దేశం చేస్తుంది. రోగ నిర్ధారణ నుంచి ఆచరణాత్మక ప్రణాళికల వరకూ సమగ్రంగా సాగుతూ, రచయితల అనుభవాలను, ఆరోగ్య సంక్షోభం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక శక్తులను వివరిస్తుంది. ఈ పుస్తకం చదివితే, ఆరోగ్యం, సమాజం, వ్యవస్థలపై లోతైన అవగాహనతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ఆచరణాత్మక సూచనలను పొందవచ్చు.

ఆర్కే వెంకట్, హైదరాబాద్

# ఆదివాసీ హక్కులు - కార్పొరేటీకరణ

*(ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ హక్కుల దినం సందర్భంగా)*



మనదేశంలో ఆదివాసీలు రెండున్నర దశాబ్దాలుగా ప్రభుత్వ సాయుధ బలగాల చేతిలో తమ జీవించే హక్కును కోల్పోతున్నారు. నేడు ఆపరేషన్ కగార్ ఆదివాసీలను వేటాడు తున్నది. దానిని నిలుపు దల కోసం ఉద్యమించాలని కోరుతున్నాను. దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడింది. తరతరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపే ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ వారసత్వం ధ్వంసం చేయబడుతున్నది. వారి స్వయంపాలన, స్వయం నిర్ణయ హక్కు హరించబడటమే గాక సామ్రాజ్యవాద ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్నారు. ఆదివాసీల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నది. రాజ్యాంగం పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా జరుగుతున్న ఆపరేషన్ కగార్‌లో పూర్తిగా అణచివేతకు గురవుతున్నది. చరిత్రలో ఆదివాసీల సాంప్రదాయక పోరాటాలను గుర్తించిన "ఐక్యరాజ్య సమితి" ఆదివాసీల వారసత్వపు హక్కులు, అటవీ వనరులు, హక్కులు తదితర సమస్యలపై 1982 ఆగస్టు 9న జెనివాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కమిటీ 1993 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యాయనం చేసి, 1994 నుండి 2014 వరకు ఆదివాసీల అభివృద్ధి కాలంగా ప్రకటించి, ఆగస్టు - 9న ఆదివాసీల తెగల దినోత్సవంగా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో 100 దేశాలలో 5 వేల తెగలకు చెందిన 50 కోట్ల ఆదివాసీలు 6700 భాషలను మాట్లాడుతున్నారు. 'అభివృద్ధి', 'వృద్ధిరేటు పెరుగుదల' తదితర పేర్లతో సెజ్లు, కారిడార్లు, ఇతర రవాణా మార్గాలు, భారీ ప్రాజెక్టులు, వనసంరక్షణ పార్కుల నిర్మాణాలు, రిజర్వ్ ఫారెస్టు, పర్యావరణ పరిరక్షణ, హరిత హారం, అభయారణ్యాలు మొదలైన వాటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా, అందులో భాగంగానే భూ సేకరణ జరుపు తున్నట్లుగా ప్రభుత్వాలు చెబుతూ వస్తున్నాయి. నేడు కేవలం కార్పొరేట్లకు ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ఆపరేషన్ కగార్ను ప్రారంభించి ఆదివాసీల హననాన్ని ప్రభుత్వం కొనసాగిస్తూ అభివృద్ధి జపాన్ని పాటిస్తున్నది. ఎప్పుడూ కూడా కార్పొరేట్ల పెట్టుబడిదార్ల అభివృద్ధి దేశ అభివృద్ధిగా పరిగణించబడదు. ప్రభుత్వాలు అభివృద్ధి జరగాలంటే ప్రజలు కొంత ఇబ్బందులను ఎదుర్కొనక తప్పదని చెబుతున్నాయి. కానీ వాస్తవాచరణలో ఇవన్నీ ప్రజా వ్యతిరేక చర్యలే. ప్రధానంగా ఆదివాసుల జీవన విధ్వంస చర్యలేనన్నది గుర్తించాలి. దండకారణ్యంలో 70 లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద ఉ ండడం ఆదివాసీల నేరం కాదు కదా, దాన్ని వెలికి తీయాలంటే నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యామ్నాయ విధానాలను ఆదివాసీలకు చేకూరుస్తూ ఆ వైపుగా ప్రభుత్వ విధానాలు కొనసాగాలి.

.అప్పటి వరకు తమకు తామే రాజులుగా పాలనాధికారం కలిగి స్వేచ్ఛగా ఉండే ఆదివాసుల తెగలను బ్రిటిష్ పాలకులు ప్రభుత్వ పాలన పేరిట చట్టాల పరిధిలోకి తెచ్చారు. చట్టాల చట్రంలో వారిని బందీలను చేయడం ద్వారా బ్రిటిష్ వలస పాలకులు తమ పాలనా వ్యవహారాలను, ఆడవులపైన, అటవీ ఉత్పత్తులపైన అధికారాలను సులభంగా చలాయించవచ్చునని భావించి, తలపెట్టిన ఆ ప్రక్రియకు ఆనాడు దేశంలోని స్థానిక కులాధారిత భూస్వామ్య వ్యవస్థ ఆధిపత్య శక్తులు, సంస్థానాధీశులు పూర్తిగా సహకారాన్ని అందించారు. వారి సహకారంతో బ్రిటిష్ పాలకులు ఆదివాసులు తెగల జీవిక అవసరాలకు వ్యతిరేకంగా అడవుల రక్షణ పేరుతో పలు రకాల చట్టాలకు రూపకల్పన చేసి, ఆ చట్రం పరిధికే వారిని పరిమితం చేశారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. వ్యవసాయం సమిష్టి పరిధి నుండి వ్యక్తిగత ఆస్తిగా మారడం, భూమికి విలువ ఏర్పడి క్రయ విక్రయాల పరిధిలోకి రావడంతో భూ ప్రాధాన్యత పెరిగింది. 28 రకాల ఖనిజాలు ఆటవీ ప్రాంత భూముల్లో నిక్షిప్తమై ఉండడం. 'జల్-జంగల్-జమీన్ హమారా' నినాదంతో కొమురం భీం సారథ్యంలో ఆదిలాబాద్ అడవి ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు నిజాం ప్రభుత్వాన్ని కుదిపేసింది. తర్వాత కాలంలేముందుకు వచ్చిన నగ్జల్బరీ, తేబాగ, వాయిలార్ సాయుధ రైతాంగ పోరాటం, శ్రీకాకుళం, ఆదివాసులు గిరిజన సాయుధ, త్రిఘటనా పోరాటాలు కావచ్చు పాలకులు ఆదివాసుల వైపు దృష్టి సారించడానికి కొన్ని చర్యలు తీసుకోవడానికి దోహదం చేశాయి. ఆదివాసుల హక్కులు, వారి సంక్షేమంకై పోరాటాలు చేస్తున్నారు. అందులో భాగంగానే మధ్యభారతంలో మావోయిస్టు ఆదివాసీ పోరాటాలు బలంగా కొనసాగుతున్నాయి. గత రెండున్నర దశాబ్దాలుగా మధ్యభారతాన్ని ప్రభుత్వా లు యుద్ధ భూమిగా మార్చేశాయి. అనేక ఆపరేషన్ల తరువాత నేడు 2024 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో పచ్చి హత్యాకాండను మోడీ అమిత్ ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. దేశంలో ఎమర్జెన్సీకి ముందు ఎమర్జెన్సీకి తరువాత ఏర్పడ్డ అన్ని హక్కుల సంఘాలు కూడా ఇప్పటి వరకు ప్రతి ఒక్క ఎన్ కౌంటర్ సంఘటన పై నిజనిర్ధారణ చేసి ప్రజలకు సత్యాలు విప్పి చెప్పడానికి సత్యశోధనకై ఎంతో మంది ప్రాణాలు కూడా త్యాగం చేశారు. ఆపరేషన్ కగార్ లోని ప్రత్యేకత ఏ హక్కుల సంఘానికి కూడా బస్తర్లో పర్యటించకుండా, నిజాలు బయటికిరాకుండా అణచివేతకు గురి చేసి నరసంహారాన్ని కొనసాగిస్తున్న స్థితి ఉన్నది. ఇప్పటి వరకు 57 ఎన్ కౌంటర్ల లో 600 లకు పైగా మావోయిస్టుల ఆదివాసీల హత్యాకాండ కొనసాగించి, కాని ఏ ఒక్క ఎన్ కౌంటర్ హత్యాకాండపై ఏ దేశంలోని ఏ హక్కుల సంఘం సత్యశోధనోవేయలేకపోయింది. ఇది ప్రజాస్వామ్యంలో హక్కుల సంఘాల పరిస్థితి. ఇంత నియంతృత్వం అణచివేత అమలైన చోట ఆదివాసీల హక్కులుమాత్రం ఏ విధంగా అమలు అవుతాయి. అందుకోసమే ఆదివాసీ ఉద్యమాలు తరతరాలుగా కొనసాగుతున్నాయి. ఆ కొనసాగింపులోనే అనేక చట్టాలు సాధించుకున్నారు. సాధించుకున్న ఆదివాసీలకు చెందిన 1996 పేసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 5వ, 6వ షెడ్యుల్ల అణచివేతే తప్ప మరొకటి కాదని భావిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజాస్వామికంగా పాలన చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే కార్పొరేట్ల కోసం ఆదివాసీలు బీర్సా ముండా కాలం నుండి పోరాడి సాధించుకున్న ఆదివాసీ హక్కులన్నింటిని సవరణల పేరుతో బలహీన పరుస్తూ కొన్ని అయితే పూర్తిగా అమలుకు నోచుకోలేని స్థితిని కల్పిస్తున్నాయి. వాటి అమలు కోసం ఉ ద్యమిస్తే నక్సలైట్స్‌గా నిర్బంధాలకు గురి చేస్తూ కాల్చి చంపి ఎన్కౌంటర్గా ప్రకటిస్తున్నారు. ఆదివాసులకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్ది అటవీ ప్రాంతంలో మూలవాసులైన ఆదివాసులు అన్ని విధాలుగా జీవించడం కోసం, వారు అక్కడ జీవిదడానికి ఆడవులపై వారికుండే హక్కులను గుర్తించి, పరిరక్షించడానికి 'ఆటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006'ను తీసుకు వస్తున్నట్లు నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రకటించింది. ఆటవీ భూమి పైనా, దాని ద్వారా లభించే సంపదపైనా, ఆదివాసులకు ఉండే వ్యక్తిగత, సాముదాయక హక్కులను ఈ చట్టం గుర్తిస్తుందని పేర్కొన్నారు. అడవులపై యాజమాన్యం ఆదివాసులకే అప్పగించడం, నిజమైన ఆదివాసులు గుర్తింపు వారి హక్కులను పరిరక్షించడం వంటి బాధ్యతలను గ్రామ సభలకు ఈ చట్టం అప్పగించింది. ఉద్యమాలు తీవ్రతరమైన పూర్వ రంగంలో దిలీపి సింగ్ భూరియా ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నిపుణుల బృందం అటవీ ప్రాంతాలలో మూలవాసుల ఆధారాల మౌలిక స్వరూపం, వాటి ఆధారాలను సూచిస్తూ 1995 జనవరిలో ఒక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా భూరియా కమిటీ సిఫారసులలో ప్రధానమైన ఆదివాసులకు 'స్వయం పాలన' ప్రాంతాలను ఏర్పాటు చేయాలని నొక్కి చెప్పిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్వపక్షం చేసింది. 1996 డిసెంబర్ 24న షెడ్యూల్డ్ ప్రాంతాల పంచాయితీ చట్టం (పెసా) పేరుతో ఒక చట్టాన్ని ఆమోదిం చింది. నిజానికి ఇది చట్టం కాకపోయినప్పటికీ ఒక చట్టంగా 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించవలసిన అధికారమిది. భూరియా కమిటీ సిఫారసుల ద్వారా గ్రామ సభలకు చాలా పరిమితమైన అధికారాన్ని కల్పిస్తూ మూల ఆదివాసుల గిరిజన తెగలకు అనుకూలమైన అంశాలను అమలు చేయకుండా జీవో.నెం. 90ను జారీ చేసింది. ఆదివాసులకు లభించవల సిన సంపూర్ణ అధికారపు హక్కులు లభించ కుండా పాలకులు ఇక్కడ కూడా చాలా కుట్రపూరితంగా వ్యవ హరించారు. ఇక్కడొక కీలక అంశాన్ని గమనంలో తీసుకోవలసి ఉంటుంది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు పునాదులు పడి, విస్తరిస్తున్న కాలమది. భారతదేశంలో నిషెడ్యూల్డ్ ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉన్న ఖనిజ సంపదను విదేశీ బహుళజాతి సంస్థలకు దోటి పెట్టే ప్రక్రియ కనుగుణంగా అటవీ విధానానికి రూపకల్పన జరుగుతూ వచ్చింది. ఆదివాసీల ఉద్యమాలపై అణచివేతల్లో పోలీసులు పంటల విధ్వంసం, స్త్రీలపై అత్యాచారాలు, హ్యలకు కూడా తెగబడ్డారు. ఈ పరిణామాలపై సమగ్రంగా అధ్యయనం జరిపిన సి. ఆర్. బిజోయ్ తన నివేదికలో ఈ విషయాల్ని పేర్కొన్నాడు. విప్లవ కమ్యూనిస్టు సంస్థల నుండి ఇతర సామాజిక పౌర హక్కుల ఉద్యమాల నుండి దేశంలో ముందుకు వచ్చిన తీవ్ర వ్యతిరేకత, ప్రతిఘటన వల్ల తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితుల్లో ఉన్న తీవ్రతను గమనించి 2005 డిసెంబర్ నాటికి ఆదివాసుల సాగులో ఉన్న భూములకు సంబంధించి ప్రతి కుటుంబానికి 10 ఎకరాల వరకు క్రమబద్ధీకరించి హక్కులుకల్పిస్తామని చెప్పింది. పాలకులు ఈ విధంగా రూపొందించిన అటవీ హక్కుల గుర్తింపు చట్టం ముసాయిదా తర్వాత కాలంలో అంటే 2006లో 'అటవీ హక్కుల గుర్తింపు చట్టం- 2006 చట్టంగా రూపొందింది. ఈ క్రమంలో వచ్చిన 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టానికి రెండేళ్ల తర్వాత రూపొందించిన నియమావళి 2008 నుండి అమల్లోకి వచ్చింది. ముందే పేర్కొన్నట్లు ఈ చట్టంలో అనేక లోపాలు ఉ న్నప్పటికీ ఇవన్నీ ఆదివాసులకు ప్రతికూల అంశాలే అయినప్పటికీ ఏదో మేరకు ఆదివాసులకు ఉపకరించే కొన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. దీనిలో ఆదివాసులకు, ఇతర సంప్రదాయ వాసులకు 10 ఎకరాల సాగుభూమి పైన హక్కు లభించబోతందన్న ప్రభలమైన ఆశ ఏర్పడింది. అయితే ఆచరణలో మాత్రం అనులులకు నోచుకోలేకపోయాయి.

మధ్య భారతంలో శాంతిని నెలకొల్పాలి. ఆదివాసీల జీవించే హక్కులను కాపాడాలను అదే విధంగా మావోయిస్టుల ఉద్యమాన్ని కూడా కొనసాగించాలి. అవన్ని కూడా ప్రజాస్వామ్య విలువలతో కూడిన ప్రజాస్వామిక అంశాలు. వాటిని మోడీ-షాలప్రభుత్వం ఇప్పటికైనా అమలు చేయాలి. హక్కుల సంఘాలకు నిజనిర్ధారణకు అవకాశాలు కల్పించి జరిగిన అన్ని హత్యాకాండలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి నేరస్థులను చట్టబద్ధంగా శిక్షించగలిగితే ప్రజాస్వామ్యంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుంది. కానీ ప్రభుత్వాలు 28 రకాల 7 లక్షల కోట్ల ఖనిజ సంపదను కార్పొరేట్లకు అందించడం కోసం ప్రజలపై చేస్తున్న కార్పొరేట్ యుద్ధమే కగార్ యుద్ధం. కార్పొరేట్ సంస్థల కనుసన్నలలోనే, వారి కనుసైగలతోనేక్కడ రాజ్యపాలన సాగుతుంది. కార్పొరేట్ సంస్థలు రాజ్య విభాగాలన్నింటిని తమ ప్రభావానికి గురి చేస్తున్నవి. మావోయిస్టు రహిత భారత్ను నెలకొల్పుతానంటూ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల నరసంహారాన్ని తీవ్ర స్థాయిలో కొనసాగిస్తున్నారు. పాలకులు, అధికారులుపోలీసు యంత్రాంగం, కార్పొరేట్ సంస్థలు, క్రిమినల్స్ కలిసి కుమ్మక్కై ఆదివాసులు జాతి సంపదను దోపిడి చేస్తున్నారు. చట్టాలమైతం తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. గతంలో కంటే కనీవినీ ఎరుగని స్థాయిలో అవినీతి పెరిగింది. విశాఖ మన్యాలలో, దేశంలోని ఆదివాస ప్రాంతాల్లో జరుగుతున్న సంఘర్షణ ఇదే. మన్యం వాసులపై మావోయిస్టు ముద్రవేసి పాలకవర్గాలు సాయుధ బలగాలను పిగొల్పితే పోరాటాలు మరింత ఉధృతం అవుతాయనటానికి చరిత్రలో, వర్తమానంలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సమాజంలో ఆదివాసీల రోదన ఆరణ్య రోదనగా మారింది. రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూళ్ళలోని నియమాలను పటిష్టంగా అమలు చేస్తే, ఆదివాసీల్ఖస్థితిగతులు, ఆయా ప్రాంతాలు ఆర్థిక సామాజిక అంశాల్లో, ఏదో ఒక మేరకు మెరుగుపడుతాయనడంలో రెండో మాటకు తావు లేదు. కానీ ప్రభుత్వ యంత్రాంగం కార్యచరణే గాడి తప్పింది. షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ స్థితిగతుల్ని సమీక్షించి, ప్రత్యేక చర్యలు చేపట్టే అధికారాలు గవర్నరూ, రాష్ట్రపతికి ఉన్నాయి. ఆదివాసీ స్థితిగతులపై రాజ్యంగ అధినేతలు ఏనాడు పట్టించుకోవడం లేదు. కాకపోగా సల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్హంట్, సమాధాన్, నేడు ఆపరేషన్ కగార్ హత్యాకాండలు ఆదివాసీల జీవించే హక్కును పూర్తిగా అణచివేస్తున్న నేపథ్యంలో వారికి అండగా ప్రజాస్వామిక ఉద్యమాలు కొనసాగాలి. ఇప్పుడున్న దేశ రాజకీయ పరిస్థితుల్లో బలమైన మేధావుల గొంతుకలను ఉపా నిర్బంధంలో నిశ్శబ్దం చేయడంలో ప్రభుత్వాలు సఫలమవుతూ వస్తున్నాయి. అడ్డస్థితిలో జరుగుతున్న ఆదివాసీల హత్యాకాండకు వ్యతిరేకంగా శాంతి చర్చలు జరపాలని, కాల్పుల విరమణ పాటించాలని అఖిల భారత స్థాయిలో ప్రజలు మాట్లాడుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మేము నిర్మూలిస్తాం అనే భాషనే తప్ప ఒక ప్రజాస్వామికమైన భాషను మాట్లాడడానికి ముందుకు రావడం లేదు.

వారి ఆచరణ అంతాకూడా నియంతృత్వ ఫాసిస్టు అప్రజస్వామిక విదానాలతో కొనసాగుతన్న ప్రజాస్వామిక వులువలు ఆదివాసీ చట్టాలు దళితుల ఆత్మ గౌరవ సమస్యలు, వారికి పోరాటాలుగా కనిపించి వాటిని అణచివేయడానికే ప్రభ్రుత్వాలు సిద్ధపడుతున్నాయి తప్ప శాంతి చర్చలతో ఒక ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడమే ప్రజాస్వామ్యం యొక్క కర్తవ్యంగా భావించడంలో విఫలమవుతున్నది. మనందరం ప్రజాస్వామ్యం నిలబెట్టడం కోసం శాంతి చర్చలను కాల్పుల విరమణను ప్రకటించడం కోసం ఒక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

# పీజెటీఏయూ పరిపాలనా భవనంలో బీసీ సెల్‌ను ప్రారంభించిన మంత్రి

**రాజేంద్రనగర్, ఆగస్టు 8 (జనం సాక్షి) :** బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ అలుపెరుగని పోరాటం చేస్తుందని బీసీ సెల్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌చే ఘనంగా బీసి సెల్ ప్రారంభించారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో బీసీ సెల్ ను మంత్రి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ పీజెటీఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ల సమక్షంలో బీసీ సెల్ అధికారి ఇన్ ఇన్చార్జ్‌గా నియమితులైన ప్రొఫెసర్ డాక్టర్ సీ హెచ్. దామోదర రాజుని పొన్నం ప్రభాకర్ లాంచనంగా కుర్చీలో కూర్చుండబెట్టారు. ఉదయం పరిపాలన భవనానికి వచ్చిన పొన్నం ప్రభాకర్ తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ల చిత్రపటాలకి నమస్కారం చేసి ఘన నివాళులర్పించారు. బీసీ సెల్ ను ప్రారంభించిన అనంతరం రాజేంద్రనగర్ కళాశాలకి అనుబంధంగా ఉన్న అకడమిక్ బ్లాక్ లోని సెమినార్ హాల్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. తర్వాత విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమయ్యారు. వారిని ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖలు, విద్యాసంస్థల్లో బీసీ సెల్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. బీసీ సెల్ ల ఏర్పాటు ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.అందరి ఉజ్వల భవిష్యత్తు కోసం తాము చేస్తున్న ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కొంతమంది స్వార్థం కోసం ఈ ప్రక్రియను అడ్డుకోవద్దని సూచించారు. ఈ రిజర్వేషన్ వల్ల విద్యార్థులు, ఉద్యోగులకి చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు కొత్త వంగడాలు, పరిజ్ఞానం, సాంకేతికతను అందించడానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని పొన్నం



ప్రభాకర్ పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం ప్రాధాన్యత అంశమన్నారు. రాష్ట్రమంత్రి వర్గం అంతా వచ్చి విశ్వవిద్యాలయం వేదికగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వ్యవసాయ కళాశాలలు, పరిశోధన స్థానాలకు వెళ్లేందుకు రైతులు, విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్ ల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానన్నారు. వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో కలిసి పీజేటీఎయూ డ్యూయల్ డిగ్రీ అందించడం గొప్ప ముందడుగు అని మంత్రి అభినందించారు. ఆ ఒప్పందంలో భాగంగా యూజి, పీజీ విద్యార్థులకు కొంత శాతం ఆర్థిక సాయం అందించే అంశాన్ని పూర్తి సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ బీసీ సెల్ మౌలిక వసతులకి రూ.10 లక్షల తోడ్పాటు అందిస్తారని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఎంతో అనుభవం, పట్టుదల ఉన్న అల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం మంచి అభివృద్ధి పథాన సాగుతుందని దేశ, విదేశాల్లోని అధునాతన విజ్ఞానం రైతులకు చేరువవుతుందని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటైన 60 ఏళ్లకి ఉపకులపతిగా బీసీ వ్యక్తి నియమితులవడం, బీసీ సెల్ ఏర్పాటు చేయడం హర్షదాయకం అని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. భారతదేశం విభిన్న వర్గాల, కులాల సమాహారం అని అందరూ అందరి అభివృద్ధికి కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ బీసీ సెల్ ఏర్పాటు వల్ల విశ్వవిద్యాలయంలోని బీసీ ఉద్యోగులు, విద్యార్థులకు మేలు జరుగుతుందని జి. నిరంజన్ అన్నారు. బీసీ సెల్ ఏర్పాటు పట్ల స్థానిక శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఉపకులపతి జానయ్య బాగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. ప్రజాస్వామిక స్ఫూర్తి, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అంశాలుగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని తమ విశ్వవిద్యాలయంలో అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. పాలకమండలి ఏకగ్రీవంగా బీసీ సెల్ ఏర్పాటుకు అంగీకరించిందని వివరించారు. విద్యార్థులకు డ్యూయల్ డిగ్రీ అందించే ఉద్దేశంతో వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. యూజి లో 40 మందికి, పీజీ లో 10 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నామని వారి ఫీజుల చెల్లింపులకి ఆర్థిక సాయం అందించాలని, అదేవిధంగా విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలు, పరిశోధనా స్థానాలకు విద్యార్థులు, రైతులు వెళ్లేందుకు రవాణా సదుపాయం కల్పించవలసిందిగా కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఉపకుల పతి వినతి పత్రాలు అందించారు.రాజేంద్రనగర్ కళాశాల అసోసియేటెడ్ డీన్ గోవర్ధన్ స్వాగతోపన్యాసం చేశారు. బీసీ సెల్ ఆఫీసర్ ఇన్చార్జ్ సీ హెచ్. దామోదర రాజు, బీసీ సెల్ ఏర్పాటు ఆవశ్యకత, లక్ష్యాల గురించి వివరించారు. బోధన సిబ్బంది తరపున ప్రొఫెసర్ ఎం. సుజాత, బోధనేతర సిబ్బంది తరపున బిక్షపతి, పూర్వ విద్యార్థుల తరపున కవి రాజ్, ప్రస్తుతం ఎంఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న భావన మాట్లాడారు. బీసీ సెల్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సభ అనంతరం అతిథులకి సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళ జ్యోతి



**బొంరాస్‌పేట, ఆగస్టు 8 (జనం సాక్షి) :** దుద్యాల మండలం లగచర్ల పరిధిలోని రోటిబండ తండాకు చెందిన గిరిజన మహిళా జ్యోతి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి కేటీఆర్ తో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి రాఖీ కట్టింది.అనంతరం ఆమె మాట్లాడుతూ కేటీఆర్ తనకు దేవుడిచ్చిన అన్నయ్య అని ఫార్మా కంపెనీ పోరాటంలో తన భర్త జైలుకు వెళితే గర్భిణిగా ఉన్న తనకు కేటీఆర్ అన్నయ్య కొండంత అండగా ఉండి తన బిడ్డకు మేనమామగా మారి "భూమి నాయక్" అనే పేరు పెట్టారని గుర్తుచేసింది. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## సన్‌లైట్ మూన్‌లైట్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభం

**హయత్‌నగర్, ఆగస్టు 8 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ లోని సూర్య నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ లైట్ మూన్ లైట్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నిర్వాహకు లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, వస్పరి వెంకటేష్, నర్సింహా, ఎర్ర శ్రీకాంత్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వినూత్నంగా రాఖీ పండుగ




**చేర్యాల, ఆగస్టు 8 (జనంసాక్షి) :** రాఖీ పండగ అంటే అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన అంతులేని ప్రేమకు చిహ్నం చేర్యాల మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులచే వినూత్నంగా రాఖీ పౌర్ణమి ఒకరోజు ముందుగానే జరిపారు. ఈ కార్యక్రమంలో అమ్మాయిలు, అబ్బాయిలకు రాఖీలు కట్టి వారి యొక్క ప్రేమ అనురాగాలను పంచుకున్నారు. పాఠశాలలో చదివే సమయంలో అబ్బాయిలు సోదర భావంతో అమ్మాయిలకు రక్షణగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరుతో పాటు రాఖీ పండుగను సూచించే విధంగా విద్యార్థులందరూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేడుకలో పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీరు నిలువ ద్వారా నీరు కలిసి తమ, దోమలు ఈగల విస్తరణతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మాన్సూన్ ప్రత్యేక డ్రైవ్ ద్వారా అంటువ్యాధుల వ్యాప్తిని నిరోధించాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ పిలుపుమేరకు వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించేందుకు చేపట్టిన వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య (శానిటేషన్ మాన్ సూన్ స్పెషల్ డ్రైవ్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉప కమిషనర్ గంగాధర్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, సర్కిల్ వైద్యాధికారి శ్రీనివాస్ తదితరులతో కలిసి అరికపూడి పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ-లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ వ్యాధుల నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని సూచించారు. పారిశుధ్య పనులు మరియు దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు



అరికెపూడి గాంధీ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఎల్లమ్మబండ ప్రధాన రహదారి అయిన ఉషాముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో రోడ్ల భద్రత పెంపొందించడంలో భాగంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్‌ను కూడా జీహెచ్ఎంసీ నిర్వహిస్తుందని గాంధీ తెలియజేసారు. ప్రజలు కూడా జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి సహకరించి చెత్తను వీధుల్లోనూ, కాలువల్లోనూ పడవేయకుండా తడి చెత్త - పొడి చెత్త వేరుచేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని గాంధీ వారికి సూచించారు. తడిగా ఉన్న కరెంట్ స్తంబాలలో విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉంది కాబట్టి వాటికి దూరంగా ఉండాలని, వర్షం పడుతున్న సమయంలోనూ విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ రికెపూడి గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఇఇ గోవర్ధన్ గౌడ్, ఎ.సి.పి జిషాణ్, యూ.బి.డి మేనేజర్ మనోహర్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ దీపాంకర్ పాల్, పి.ఒ రాజశేఖర్, సి.ఒ ముస్తఫా, ఎస్.ఆర్.పి ఎ. సత్యనారాయణ, డి.ఇ రమేష్, ఇంజినీరింగ్ విభాగం ఎ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, ఎంటమాలజి ఎ.ఇ తేజ శ్రీ, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, యూ.బి.డి సూపర్వైజర్ నాగ రాణి, టి.పి.ఎస్ మధు, ఎన్.ఎ.సి విశ్వనాథ్, జి.ఎచ్.ఎం.సి విభాగాల సిబ్బంది నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో కూలిన ప్రహరీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలి

- **నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ పి. కార్తిక్ రెడ్డి**

**రాజేంద్రనగర్, ఆగస్టు 8 (జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పుప్పాల గూడ శివాలయం వద్ద కూలిన ప్రహరీ బాధితులను నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని నీట మునిగిన ఇళ్లను, రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతలను సందర్శించి బాధితులతో చర్చించారు. పుప్పాలగూడ ప్రహరీ బాధితులను పరామర్శించి వారిని ఓదార్చి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పోయారని, ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించాలన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో వర్ష బాధితులకు రూ. 10 వేలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రహరీ కూలిన బాధితులకు ప్రభుత్వం తరపున తగిన పారితోషికాన్ని ప్రకటించాలని, అలాగే మిగిలిన కొంత ప్రహరీ భాగం ఎప్పుడు కూలుతుందోనని స్థానిక ప్రజలు భయాందోళన గురవుతున్నారని దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకుని బాధితులకు



న్యాయం చేయాలని కోరారు. అలాగే హెచ్.ఎం.డీ.ఏ లేఔట్ ప్రకారం అల్కాపూర్ లో గల ప్రతి రహదారి ప్రక్కన నీటి పారుదలకు గాను స్ట్రాం వాటర్ డ్రైన్ కాలువ కట్టడం కొన్ని చోట్ల కబ్జాకు గురి కావడం, డ్రైనేజ్ వ్యవస్త సరిగా లేనందువలన నీటి పారుదల సక్రమముగా లేక చాలా చోట్ల వర్షపు నీరు అపార్ట్మెంట్ లోకి రావడం మూలాన ప్రజలు నానా ఇబ్బందుల పాలవడం జరిగినదని, అదే మాదిరి పందెం వాగు ప్రక్కన గల ఈ.వీ.వీ కాలనీ లోని అపార్ట్మెంట్ స్థానికులకు కలిగిన అసౌకర్యాలకు అధికారులు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల, కె.ధన్రాజ్, అండె లక్ష్మణ్, షేక్ ఆరిఫ్, శ్రీకాంత్, నరేందర్ సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**హయత్‌నగర్, ఆగస్టు 8 (జనం సాక్షి) :** హయత్‌నగర్‌లో ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు, విద్యావేత్త, సామాజిక సేవకారుడు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శిగా, మాజీ ఆరోగ్య మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి సమక్షంలో 1999 సం. లో ఆవిర్భవించిన ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ 25 సంవత్సరాలుగా ఆరోగ్య, మానసిక శ్రేయస్సు, యువత సాధికారత, సామాజిక చైతన్యం రంగాల్లో విశేష సేవలందిస్తుదని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. వీరి ఆధ్వర్యం లో వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కరోనా సమయంలో 2680 ఉచిత వైద్య శిబిరాలు, 8 లక్షల మందికి సేవలు, జనరల్ బోగీలు పునరుద్ధరణ ఉద్యమం ద్వారా దేశవ్యాప్త ప్రభావం, 28 మందిని ఆత్మహత్యల నుండి కాపాడిన మానసిక




కౌన్సిలింగ్ సేవలు, 680 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు, జూమ్ ద్వారా ఐఏఎస్/ ఐపీఎస్ సలహా కార్యక్రమాలు, గాంధీ సిద్ధాంతాలు, బాల్య వివాహ నిరోధం, చైల్డ్ లేబర్ నిర్మూలనపై విస్తృత ప్రచారం చేశామని వారు పేర్కొన్నారు. రజతోత్సవ సంవత్సరం (2000-2025) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ ఈ కార్యక్రమాలు చేపడుతోందని 25 జిల్లాల్లో 25 సేవా కార్యక్రమాలు, 25 వేలకు పైగా లబ్ధిదారులు, 25 సంస్థలతో కలిసి సేవా కార్యక్రమాలు, 25 మంది నిరుపేమైన వ్యక్తులకు జాతీయ స్థాయి పురస్కారాలు, 25 నెలల పాటు నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "ప్రతి జీవితాన్ని చైతన్యం చేయాలన్నదే మా ఆశయం. సేవే లక్ష్యంగా, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావడం నా విధిగా భావిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి అశోక్, ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకుడు, ఖమ్మం జిల్లా కన్వీనర్ జి వెంకట్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నలుగురు వ్యక్తులు రిమాండ్

- **సీఐ విష్ణువర్ధన్ రెడ్డి**



**వెల్దండ, ఆగస్టు 8 (జనంసాక్షి) :** ఈ నెల 6న తేదీన అత్యకు గురైన బెల్లంకొండ రాములు హత్య కేసులో నలుగురి వ్యక్తులను రిమాండ్ పంపినట్లు వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎరుకల కులానికి చెందిన బెల్లంకొండ రాములు వృత్తిరీత్యా పందుల కాపరి అయితే గత కొన్ని రోజుల కిందట తన పందులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని దొంగిలించిన పందులు మండల కేంద్రంలోని మానపటి వెంకటమ్మ పందుల వద్ద ఉన్నాయని రాములు తోపాటు తన కుల సంఘం నాయకులతో కలిసి వచ్చారు. దీంతో అక్కడ మానపాటి వెంకటమ్మ ఆమె కుమారులు మానపాటి అన్వేష్, మానపాటి పవన్, మానపాటి శివ, మానుపాటి పెంటమ్మ కొడవళ్ళు దాడి చేసి హత్య చేసినట్లు ఆయన సమావేశంలో వివరించారు. జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు వెంకటమ్మ పవన్ శివ అన్వేశులను రిమాండ్ చేశామని, పెంటమ్మ మాత్రం పరారీలో ఉన్నట్లు తెలిపారు. హత్య జరిగిన రోజే రాములు భార్య ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో అతి త్వరగా చేదించినందుకు ఎస్సై కురుమూర్తి, ఏఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ నవీన్, సీనయ్య, ఆంజనేయులు, మురళి, సందీప్,అమర్ సింగ్ ఆయన అభినందించారు.

# మల్కాం చెరువు మునకకు కారణమేంటి..?

- **గచ్చిబౌలి ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పరిశీలన**
- **78 ఫిర్యాదులను పరిష్కరించిన హైడ్రా**

**హైదరాబాద్, ఆగస్టు 8 (జనంసాక్షి) :** మల్కాం చెరువు పరిసరాల్లో వరద పోటెత్తడానికి గల కారణాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ఉదయం సమీక్షించారు. వరద ముంచెత్తడానికి, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడడానికి కారణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. చెరువుకు వచ్చే వరద పెద్దమొత్తంలో ఉండి.. బయటకు వెళ్లేది ఆ స్థాయిలో లేకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం అలుగు పారడం ద్వారా మాత్రమే నీరు బయటకు వెళ్తోందని.. స్లూయిజ్ గేట్లు కూడా ఏర్పాటు చేస్తే.. వర్షాకాలంలో నీటిమట్టాన్ని తగ్గించడానికి వీలౌతోందని చెప్పారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పుడు వెంటనే ఈ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. చెరువు పరిసరాల్లో రహదారులే కాకుండా.. నివాసాలు కూడా నీట మునుగుతున్నాయని.. వెంటనే ఈ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. చెరువులోకి వచ్చిన ఇన్లెట్ల సామర్థ్యంతో పాటు.. ఔట్లెట్ను కూడా హైడ్రా కమిషనర్ పరిశీలించారు. మల్కాం చెరువు చుట్టూ వరద నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.



బయోడైవర్సిటీ పార్కు పరిసారలతో పాటు.. షేక్పేట ప్రాంతాల నుంచి కూడా భారీ వరద వచ్చి వంతెన ఆరంభంలో నిలిచిపోతోందని.. ఈ వరదంతా మల్కాం చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావు భూపాల్ తదితరులు కమిషనర్ తో పాటు క్షేత్ర స్థాయి పరిశీలనలో ఉన్నారు.

### గురువారం అర్ధరాత్రి వరకూ..

గురువారం సాయంత్రం 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గచ్చిబౌలి పరిసరాలు గురువారం రాత్రి నీట మునిగాయి. గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం వెళ్లే రహదారి షేక్ పేట వంతెన ఆరంభంలో నడుము లోతు నీళ్లు నిలిచిపోయాయి. అలాగే ఉస్మానియా కాలనీలోని కొన్ని ప్రాంతాల్లోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరింది. హైడ్రా కమిషనర్ హుటాహుటిన అక్కడకు చేరుకుని వరద నీటిని తొలగించే పనులను పర్యవేక్షించారు. తొలుత ఉస్మానియా కాలనీలో వరద ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించిన కమిషనర్.. మల్కాం చెరువు పరిసరాలను పరిశీలించారు. వరద తొలగించే పనులను పర్యవేక్షిస్తూనే.. ట్రాఫిక్ క్లియరెన్స్‌పై దృష్టి పెట్టారు. వరద ముప్పు లేని ప్రాంతాల నుంచి కూడా హైడ్రా డీఆర్ ఎఫ్, ఎంఈటీ బృందాలు అక్కడికి చేరుకుని వాహన రాకపోకలు సులభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ ఎంసీ సిబ్బందితో పాటు.. అర్ధరాత్రి 12.30 గంటల వరకూ అక్కడే ఉండి.. వరదతోపాటు.. ట్రాఫిక్ క్లియర్ అయ్యేలా చూశారు. యిలా మొత్తం 78 ఫిర్యాదులను రాత్రికి రాత్రే హైడ్రా పరిష్కరించింది. 41 చోట్ల పడిపోయిన చెట్లను పక్కకు తొలించారు. 36 చోట్ల వరద నీరు నిలిచిపోగా హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ , మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు సమస్యను పరిష్కరించాయి. బంజారాహిల్స్‌లోని ఎస్‌బీఐ ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్, గ్రీన్ వ్యాలీ సమీపంలో వరదలో చిక్కుకున్న మహిళను కాపాడారు.

# సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలి

- కోటి నష్టపరిహారం ఒకే విడతలో చెల్లించాలి
- సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు




**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 8 (జనం సాక్షి) :** 54 మంది మృతికి కారణమైన సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని ఈ విషయంలో ఎందుకు ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. పరిశ్రమ ఘోర ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఒకే విడతలో తక్షణమే చెల్లించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్ వెంటనే అందించాలని క్షతగాత్రులకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మృతి చెందిన కార్మిక బాధిత కుటుంబాలకు కోటి రూపాయిలు క్షతగాత్రులకు 10 లక్షలు ఇచ్చి ఆదుకుంటామని ప్రకటించారు. యాజమాన్యం సైతం సెబికి లేఖ రాస్తూ ముఖ్యమంత్రి ప్రకటించిన నష్టపరిహారం ఇస్తామని లేఖలో పేర్కొన్నది. అయినా బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని అన్నారు. మృతిచెందిన కార్మికుల సంబంధించిన డెత్ సర్టిఫికెట్లు ఇంకా కొంతమంది కార్మికులకు అందలేదని అన్నారు. డెత్ సర్టిఫికెట్ వస్తేనే నష్టపరిహారం అందజేస్తామని యాజమాన్యం అధికారులు చెప్పడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. నిర్లక్ష్యంతో యాజమాన్యం 54 మంది కార్మికులను బలిగొన్నదని అనేకమంది బతికున్న సచ్చిన విధంగానే వారి పరిస్థితి ఉన్నదని ఇంతటి దారుణానికి ఒడిగట్టిన యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అన్నారు. ఈ ఘటనకు కారకులైన ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ అధికారుల మీద ప్రభుత్వంఏం చర్యలు తీసుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలు బాధిత కార్మిక కుటుంబాలకు ఏ ఒక్కరికి అందలేదన్నారు. తక్షణమే సిగాచి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, నాయకు అశోక్, మహేష్, దత్తు, శివ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఉర్కొండ, ఆగస్టు 8 (జనం సాక్షి) :** నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పాపహాడు గ్రామంలో బిజెపి నాయకులు రాములు నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాప్ టెంట్ హౌస్ ను శుక్రవారం రోజు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గ్రామ సౌభాగ్యం బిజెపి తోనే సాధ్యం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎంపీ అరుణమ్మ పిలుపు మేరకు గ్రామంలో బిజెపి చేసిన పథకాలను వివరిస్తూ బిజెపిని స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల బుచ్చయ్య, సుందర్ రెడ్డి, దుబ్బ రాములు, కాసుజు రాజా చారి, ఏకుల కృష్ణయ్య, రమేష్, నూనె నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



**అచ్చంపేట, ఆగస్టు 8 (జనంసాక్షి) :** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ తప్పక క్రీడల్లో పాల్గొనాలని నాగర్‌కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ అన్నారు. శుక్రవారం అచ్చంపేట ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. ప్రస్తుత జీవనంపై ఆధునిక పోకడల ప్రభావం, మానసిక, ఆరోగ్యం, శారీరక దారుఢ్యం,క్రీడల ప్రాధాన్యత, క్రీడల్లో వస్తున్న మార్పులు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి లైఫ్ సీనియర్ ఏజెన్సీ బిజినెస్ పార్టనర్ కర్నాటి శ్రీనివాసులు,ఉపాధ్యాయులు గోపాల్, రవి కుమార్,హరీష్,జవహర్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాకు 4 కొత్త మార్కెట్ యార్డులు..!

- రాష్ట్రంలో మరో ఆరింటికి గ్రీన్ సిగ్నల్

**వనపర్తి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని రైతులు పండించిన పంట ఉత్పత్తులను విక్రయించు కునేందుకు మరింత వెసులుబాటు కల్పించేలా చర్యలు చేపట్టింది. ఇదే క్రమంలో మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో 10 కొత్త మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 197 మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటికి అదనంగా మరో 10 మార్కెట్ యార్డులు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన తుది ఉత్తర్వులను జారీ చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. కొత్త మార్కెట్లు యార్డులు అందుబాటులోకి వస్తే వాటి సంఖ్య 207కి చేరనుంది. రాష్ట్రంలో కొత్త మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో స్థలాలను సైతం గుర్తించింది. వీటి ఏర్పాటుకు ఇప్పటికే ప్రాథమిక, తుది నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కానందున ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటితోపాటు మరో ఐదు మార్కెట్ యార్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఈ మేరకు త్వరలో తుది ఉత్తర్వులను జారీ చేయనుంది. వీటిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో 6 మార్కెట్ యార్డులు ఏర్పాటు కానున్నాయి. వనపర్తి జిల్లోని పాన్‌గల్, వీపనగండ్ల, ఖిల్లా ఘనపురం, గోపాల్ పేటతో పాటు నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాలకు మంజూరు కావడం విశేషం. పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు, హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి, నల్గొండ జిల్లాలోని దామరచర్ల, ఖమ్మం జిల్లాలోని మత్కేపల్లి (మధిర నియోజకవర్గం) ఏర్పాటు కానున్నట్లు అధికార వర్గాల విశ్వసనీయ సమాచారం.

## బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన వెనుక కుట్ర

- సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**చేర్యాల, ఆగస్టు 8 (జనంసాక్షి) :** బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించి ఇందులో ప్రతిపక్షాలు మైనార్టీ ఓట్లను తొలగించడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అముదాల మల్లారెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద పార్టీ చేర్యాల మండల పట్టణ కమిటీల ఆద్వర్యంలో ఆధ్వర్యంలో బిజెపి, నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్దం చేశారు. అనంతరం మల్లారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ..బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఈ ఓట్ల తొలగింపు చర్య పై సుప్రీం కోర్టు వెంటనే స్పందించి తొలగించిన ఓట్లను యాద స్థానంలో నమోదు చేయాలనీ లేనిచో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రజలందరినీ ఏకం చేసి పోరాటాలు ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, మండల కమిటి సభ్యులు ఏండి కరీం, నాగపూరి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, స్వర్గం శ్రీకాంత్, మోకు ఇంద్ర సేనా రెడ్డి,పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ఇబ్రహీం, ఎండి అస్గర్, రాళ్లబండి భాస్కర్, పాక శ్రీనివాస్, తుప్పతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారాలు నిర్మించొద్దని రైతుల ధర్నా

**వెల్దండ, ఆగస్టు 8 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి, కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామాల సరిహద్దులో నూతనంగా కోళ్ల ఫారాలు నిర్మిస్తున్నారని, ఆయా గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్ల ఫారాలు నిర్మాణం చేపడితే దుర్వాసనతో ప్రజలకు హాని కలుగుతుందని రాస్తారోకో నిర్వహించారు.60 ఎకరాలు భూమిలో కోళ్ల ఫారం ఏర్పాటు చేయుటకు పర్మిషన్ ఇచ్చిన ప్రత్యేక అధికారి,గ్రామ కార్యదర్శి వేంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో మాజీ ఎంపీపీ రాజశేఖర్, వెంకటమ్మ,బోల్లే ఈశ్వరయ్య, వావిళ్ళ సంజీవకుమార్ యాదవ్, కాయితి సాయిరెడ్డి, ఎట్టి ఆంజనేయులు అలీ,రంగయ్య, మల్లేష్ లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బీహార్ ఓట్ల తొలగింపు అప్రజాస్వామికం



**కొమురవెల్లి, ఆగస్టు 8 (జనం సాక్షి) :** సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించి ఇందులో ప్రతిపక్షాలు మైనార్టీ ఓట్లను తొలగించడాన్ని సిపిఎం కొమరవెల్లి మండల కమిటీ కార్యదర్శి తాడూరు రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాడూరి రవీందర్ మాట్లాడుతూ బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగంతో ప్రస్తుతం బడుగులకు కలుగుతున్న కొద్దిపాటి ప్రయోజనం కూడా అందకుండా చేయాలని చూస్తుందన్నారు. బిజెపి సిద్ధాంతాలతో బడుగులకు ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాలు దూరమయ్యే ప్రమాదం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల నాయకులు భక్కెలి బాలకిషన్ ఉల్లంపల్లి సాయిలు కర్రోల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ తాడూరి నరేష్ నూకల శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**చేర్యాల, ఆగస్టు 8 (జనంసాక్షి) :** మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయినా కూడా పిఎచ్‌సిలో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్‌లు గైర్హాజరుపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారినపడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. మద్దూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టి చేర్యాల వైపు మళ్ళించాలి

- నేటి తరం విద్యార్థుల భవిష్యత్తు కోసమే చేర్యాల డివిజన్ ఉద్యమం
- 12న విద్యాసంస్థల బంద్ కు జేపీసీ పిలుపు



**కొమురవెల్లి, ఆగస్టు 8 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికి, నేటి తరం విద్యార్థుల భవిష్యత్తు కోసం చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించి పెట్టడానికి జేఏసీ అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందని జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, పబ్బోజు రాములు చారి పేర్కొన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని దేవస్థాన కమాన్ చౌరస్తా వద్ద శుక్రవారం జేఏసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతం ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాలూక, నియోజకవర్గ కేంద్రంగా ఉండి నేడు క్రమక్రమంగా అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు శాస్త్రీయంగా విడదీయబడి నేడు వేలవేలబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి చేర్యాలకు పూర్వవైభం తీసుకురావాలంటే రెవెన్యూ డివిజన్ సాధించడమే ఏకైక లక్ష్యం అని అన్నారు. నేటి తరం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2025 డిసెంబర్ లోపు డివిజన్ సాధించుకుంటే 2026 లో నియోజకవర్గాల పునర్విభజనలో అసెంబ్లీని సాధించుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు చేర్యాలను డివిజన్ గా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే ఈనెల 12న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బందుకు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి సురేష్, కర్రే ఆంజనేయులు, కర్రె నర్సిరెడ్డి, మల్లం అంజయ్య, బాబు, మల్లేశం, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 8 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మున్సిపల్ ఎంపీడీవోలు, కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా సాధించిన ప్రగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 7 వేల ఇందిరమ్మ గృహాల్లో ఇప్పటివరకు 1,078 బేస్మెంట్ దశకు,3,850 మార్క్ అవుట్ దశకు చేరుకున్నాయని తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి మంచి పురోగతి సాధించినప్పటికీ, అదే వేగాన్ని కొనసాగించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో కొంతమంది అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు పనుల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు.ఇలాంటి ధోరణి సహించేది లేదని హెచ్చరిస్తూ, పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇళ్లు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆదేశించారు.అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల వివరాలను త్వరితగతిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ నందు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలకు ఇసుక బుకింగ్ కోసం లాగిన్ ఐడీలు అందజేస్తామని, లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, హౌసింగ్ డీ.ఈ. కాశీనాథ్,అన్ని మండలాల ఎంపిడిఒలు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో బ్రహ్మకుమారీల రక్షాబంధన్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 8 (జనం సాక్షి) :** రాఖి పండగ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ కు బ్రహ్మకుమారీ సిస్టర్స్ రాఖీలు కట్టి, స్వీట్స్ పంచి శుభాకాం క్షలు తెలిపారు.సందర్భంగా ఎస్పీ వారికి ధన్యవాదాలు తెలిపి, జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబం ధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని దేశవ్యాప్తంగా జరు పుకునే రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారి సిస్టర్ రాఖీలు కట్టి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

## 55 మందిలో 5 మంది మాత్రమే
# మెడికల్ ఇన్వాలిడ్ అయ్యారు

- మిగతా కుటుంబాలు రోడ్డున పడ్డాయి
- సింగరేణిలో సీమాంధ్ర అధికారులు ఆధిపత్యం
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామరగట్టయ్య




**భూపాలపల్లి, ఆగస్ట్ 8 (జనం సాక్షి):** సింగరేణిలో సీమాంధ్ర అధికారుల ఆధిపత్యంపై చేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజన్న భవన్ లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో రోజురోజుకు సింగరేణిలో సీమాంధ్ర అధికారుల పెత్తనం తీవ్ర స్థాయికి చేరుతుందని అన్నారు. ఆగస్టు 8న జరిగిన సింగరేణి మెడికల్ బోర్డులో 55 మంది హాజరు కాగా కేవలం 5 మాత్రమే మెడికల్ ఇన్వలిడ్ చేసింది. మిగతా వారిని ఫిట్ ఫర్ సేమ్ జాబ్ , సర్ఫేస్ గా ఇచ్చారు. మీరు దాదాపు 9 నెలలుగా ఎలాంటి వేతనాలు లేకుండా మెడికల్ లో ఉంచి కార్మికులను నోట్లో మట్టి కొట్టిన సీమాంధ్ర అధికారులు. ఈసారి మెడికల్ బోర్డు విషయంలో దళారి వ్యవస్థకు చెక్కు పెట్టిన అంటున్నా అధికారులు . గతంలో ఈ రూల్స్ పాటించలేదా, గత ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కార్మికులకు అన్యాయం తలపెట్టిందని , ప్రస్తుత ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, అధికారంలో ఉన్న నాయకుల మధ్య సయోధ్య లేక మధ్యలో కార్మికులు బలి అవుతున్నారని అన్నారు. జరుగుతున్న అక్రమాలను నియంత్రించేందుకు ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించింది మెడికల్ బోర్డులో జరిగే లావాదేవీలను నియంత్రించడానికి ఇతనిని నియమించారు అనుకుందాం. ఈ మెడికల్ బోర్డు ఫలితాలు ఊహించని విధంగా రావడంతో ఎన్నో కుటుంబాలు వీధిపాలయ్యాయి. ఈ కొత్తగా వచ్చిన అధికారి ఇంతటితో ఆగలేదు 35 సంవత్సరాల నుండి 45 ఏళ్ల లోపు వారికి కారుణ్య నియామకాలకు అర్హత ఇచ్చింది కంపెనీ ఆ మాజీ ఉద్యోగులు వారి పిల్లలకు ఉద్యోగం దొరకాలనే గంపెడు ఆశతో ఓపెన్ స్కూల్ టెన్త్ సర్టిఫికెట్లువయసు 35 లోపు ఉండేలా పెట్టుకున్నారు 40 కి అర్హత వచ్చాక సింగరేణి యాజమాన్యం అడగడంతో వారి ఒరిజినల్ రెగ్యులర్ టెన్త్ సర్టిఫికెట్లు సంక్షేమ అధికారులకు అమాయకంగా ఇచ్చారు. కొత్తగా వచ్చిన బాస్ వాళ్లను మోసగాళ్లుగా ప్రకటించారు ఉద్యోగాలు కాదు కదా యంఎంసి డబ్బులు కూడా వారికి రద్దు చేశారు ఆ కుటుంబాలన్నీ ఆర్థికంగా నష్టపోయాయి. సింగరేణిలో కార్మిక వర్గానికి ఇంత అన్యాయం జరుగుతున్న సింగరేణి కార్మిక వర్గం ఓట్లతో గెలిచిన గుర్తింపు ప్రాతినిత్య సంఘాలు నోరు మేతపడకపోవడంలో అంతరాయం ఏంటి , మూడు నెలలుగా కారుణ్య నియామకాలు ఆగిపోయినాయి ఒక్కరికి సైత్యం ఆర్డర్ ఇవ్వలేదు కార్మిక వర్గం పడుతున్న బాధలు తెలియని ఇతర ప్రాంతాల అధికారులు ఇరువురు ఈ కారుణ్యనియామక నష్టానికి కార్మికులు రక్త మాంసాలను ద్వారా పోసి ఇన్ని సంవత్సరాలు కంపెనీకి సేవ చేస్తే కార్మికుల యం ఎం సి డబ్బులు రాకుండా ఉండడానికి కారణం ఎవరు అని కార్మికులు భావిస్తున్నారు. ప్రజా పాలనతో రాష్ట్రాలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన అమీలను అమలు పరచాలని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికునిమెడికల్ ఇన్వాలిడేషన్ చేసి వారి కుటుంబంలో ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం సింగరేణి డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో దాసరి జనార్ధన్, నామల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్ల బండి బాబు, జయశంకర్, కే నరసింహారెడ్డి, ఎండి సలీం పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఆగస్ట్ 8 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కోర్చోడానికి వీలుగా షామియాన, కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేయుటకు డిఆర్డీఓ కు ఈ నెల 10వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొట్టిన కారు
- పలువురికి గాయాలు



**ఏటూరునాగారం, ఆగస్టు 08(జనంసాక్షి) :** మండలంలోని చినబోయినపల్లి గ్రామంలో ఆగి ఉన్న ఆటో ను అతివేగంగా కారు ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండాయి బ్రిడ్జి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులకు వెళ్లేందుకు అస్సాం కు చెందిన ఆరుగురు కూలీలు ఆటోలో కూర్చున్న కొద్దిసేపటికే వరంగల్ నుండి ఆలుబాక కు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటో పూర్తిగా నుజ్జు నుజ్జు అయినట్లు కారు ముందు భాగం పూర్తిగా ధంసమైనట్లు వారు తెలిపారు. ఆటోలో ఉన్న ఆరుగురు కూలీలు1 రోపిగిల్, 2 తాయర్ అలీ, 3 ముజిరల్ రాక్, 4 ఆ రిఫుల్, 5 జమాన్, 6 సన్నీ ధూల్ మరియు ఆటో డ్రైవర్ రహీముద్దీన్ కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఏటూరునాగారం లోని సామాజిక వైద్యశాలకు తరలించి వైద్య చికిత్స అందించారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురి లో ఒక్కరైనా వెంకటాపురం మండలం ఆలుబాక కు చెందిన సాలూరి యశ్వంత్ తలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కొరకు ములుగు వైద్యశాలకు తరలించినట్లు సమాచారం, జరిగిన సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన డీపీఓ

- పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్



చెన్నారావుపేట, ఆగస్టు 8 (జనం సాక్షి): మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి కల్పన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని 30 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ను నిర్వహించారు. గ్రామాల వారిగా ఓటర్ లిస్టు తయారీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలు, పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ లో భాగంగా 9 అంశాల పైన గ్రామాల వారీగా రిపోర్టు తయారుచేసి సెంట్రల్ సర్వర్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. విధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం శంకరం తండా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ప్రమీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, చెన్నారావుపేట ఇన్చార్జి ఎం పి ఓ రామ్మోహన్, మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు

- లైసెన్సుల రద్దు సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- మెడికల్ కౌన్సిల్ మెంబర్ ఎగ్గెన శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 08 (జనంసాక్షి):** రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్గెన శ్రీనివాస్ శుక్రవారం రామకృష్ణాపూర్‌లోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా క్లినిక్‌లలో నిల్వ ఉన్న మందులు, ఇంజక్షన్లు, ల్యాబ్‌లు తదితరాలను ఆయన పరిక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఎంపీ, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్స వరకే పరిమితమై ఉండాలని, అధిక స్థాయిలో వైద్య సేవలు అందిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించి చికిత్స నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## సీఐఎస్ఎఫ్ బలగాల విస్తరణకు కేంద్రం ఆమోదం

**జైపూర్, ఆగస్టు 8 (జనంసాక్షి) :** దేశంలో పారిశ్రామిక భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) బలగాల సంఖ్యను 2.20 లక్షలకు పెంచేందుకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపిందని ప్రస్తుతం ఉన్న 1.62 లక్షల బలగంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల కావడం విశేషమని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) సిఐఎస్ఎఫ్ కామాండెంట్ చెంచల్ సర్కార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం సుమారు 14,000 మంది కొత్తగా సీఐఎస్ఎఫ్‌లో నియమించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ "విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్ ప్లాంట్లు, అణు కేంద్రాలు వంటి కీలక ప్రాంతాలకు సీఐఎస్ఎఫ్ భద్రత అవసరం పెరుగుతోంది. ఈ విస్తరణ ద్వారా దళం మరింత సమర్థవంతంగా సేవలు అందించగలదు. యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు మహిళల నియామకాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాం" అని తెలిపారు. 2024లో 13,230 మంది సిబ్బంది నియమితులయ్యారు. ప్రస్తుతం 2025 కోసం 24,098 పోస్టులకు నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా కొత్త బెటాలియన్‌ల ఏర్పాటుకు మార్గం సుగమమవుతోంది. అంతర్గత భద్రత, అత్యవసర విస్తరణ అవసరాలకు ఇది ఉపయోగపడనుందని అన్నారు. గత ఏడాది సీఐఎస్ఎఫ్ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్, అయోధ్య విమానాశ్రయం, హజారీబాగ్ ఎన్టీపీసీ బొగ్గుగని, పూణేలోని ఐసీఎంఆర్ –వైరాలజీ సంస్థ, బక్సర్, ఎటా, మండిలలోని బియాస్ సట్లెజ్ ప్రాజెక్టులలో కొత్త భద్రతా యూనిట్లు ఏర్పాటు చేసిందని అదనంగా, సంసద్ భవన్, ఎటాలలో అగ్నిమాపక విభాగాలు ఏర్పడ్డాయని తెలిపారు. "దేశ ఆర్థిక వృద్ధికి భద్రతతో కూడిన వాతావరణం అవసరం. దాని కోసం సీఐఎస్ఎఫ్ విస్తరణ ఒక కీలక అడుగు" అని కమాండెంట్ తెలిపారు.

## ట్యాంక్ నిర్మాణం త్వరగా పూర్తి చేస్తాం



- అమృత్ 2.0 ద్వారా తాగునీటిని అందిస్తాం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** అమృత్ 2.0 పథకంలో భాగంగా ప్రజలకు త్రాగునీరు అందించడానికి నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కంకర పోశారు.. బీటీ వేయడం మరిచారు!

- గుంతల మయంగా మారి రోడ్డుపైనే నిలుస్తున్న వర్షపు నీరు
- ఇబ్బందులు పడుతున్న మేఘ్య తండావాసులు
- తంటాలు పడుతున్న వాహనదారులు ప్రయాణికులు



**చెన్నారావుపేట, ఆగస్టు 8 (జనం సాక్షి):** కంకర పోసి బీటీ వేయడం మరిచిపోవడంతో గుంతల మయంగా మారిన రోడ్డు గుండా వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని లింగాపురం గ్రామ శివారు మేఘ్య తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై బీటీ రోడ్డు పనులు చేపట్టడానికి కాంట్రాక్టు పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు సంవత్సరాల క్రితం కంకరపోసి బీటి వేయకుండానే వదిలేశాడు. దీంతో ప్రధాన రహదారి మొత్తం కంకర తేలి గుంతల మయంగా మారింది. వర్షం వస్తే గుంతల్లో నీళ్లు నిలవడంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గుండా వెళ్లాలంటే నానా నరకయాతన పడాల్సి వస్తుందని తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి కంకర తేలి గుంతల మయంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి వెంటనే బీటీ వేయించాలని వాహనదారులు, ప్రయాణికులు, తండావాసులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతపై కలెక్టర్ ఆరా!



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం, సృజనాత్మకతపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆరోగ్య పాఠశాల రెండవ విడత కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో విద్యార్థుల ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు సృజనాత్మకత, అవగాహన , ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ స్టూడెంట్ చాంపియన్ లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు భవిష్యత్తులో మార్గదర్శకంగా మారతారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధితులకు భరోసా కల్పించాలి

- దండేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ భాస్కర్




**మంచిర్యాల ప్రతినిధి , ఆగస్టు 8 (జనంసాక్షి) :** జిల్లా పోలీసు స్టేషన్‌ల విజిట్ లో భాగంగా శుక్రవారం నాడు మంచిర్యాల జిల్లా దండేపల్లి పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. డిసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ ఉన్నారు.

## గిర్నీతండాలో కార్డన్ అండ్ సెర్చ్



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 08(జనం సాక్షి):** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్నితండ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 70 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌ను డీఎస్పీ తిరుపతి రావు నేతృత్వంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐలు కరుణాకర్, మురళి, నరేష్, కురవి ఎస్ఐ సతీష్, ఆర్ఐలు భాస్కర్, సోములుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది సమిష్టిగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో 2 క్వింటాళ్ల నల్ల బెల్లం, 1000 లీటర్ల ఫెర్మెంటెడ్ వాష్ (వాషింగ్ స్టేజ్‌లో ఉన్న మత్తుపదార్థం), 50 లీటర్ల గూడుంబా (తయారైన మద్యం), 40 డాక్యుమెంట్లు లేని ద్విచక్ర వాహనాలు (నంబర్ ప్లేట్లు లేని వాహనాలు) లభించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ గూడుంబా మరియు ఇతర మత్తుపదార్థాలను ఉంచిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందనీ, అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పి నరసింహతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ వారు పరేడ్ కు సంబంధించి ఏర్పాట్లు చేయాలని, గ్రౌండ్ ఆర్ అండ్ బి శాఖ, స్టేజ్ ఏర్పాట్లు, స్వాతంత్ర సమరయోధుల జాబితా తయారు చేయాలని ఆర్డీవోకు సూచించారు.హెల్త్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంపు పెట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,108 వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు.మున్సిపాలిటీ శాఖ వారు త్రాగు నీరు, శానిటేషన్ చేయాలని ఉపన్యాస ప్రతులు సిపిఓ తయారు చేయాలని, ఫైర్ డిపార్ట్మెంట్ ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.విద్యుత్ సరఫరా ఎలక్ట్రిసిటీ వారు చూసుకోవాలని అన్నారు.డిఆర్డిఏ, మెప్మా, డిడబ్ల్యుఓ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, లేబర్,ఇండస్ట్రీస్, ఇరిగేషన్, హౌజింగ్, హెల్త్ డిపార్ట్మెంట్, ఫైర్, ఎస్సీ ఎస్టీ మైనారిటీస్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ల వారు తమ శాఖకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారు షీ టీమ్స్, భరోసా ఆయుధాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు 25 నిమిషాలు మించరాదని, బాల భవన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. కష్టపడి పని చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంస పత్రాలు ఇచ్చుటకు సంబంధించిన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని , స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టురట్టు..

- 7.4 కిలోల గంజాయి, ఒక కారు, మూడు బైకులు, 14 సెల్‌ఫోన్లు స్వాధీనం
- పరారీలో మరో నలుగురు నిందితులు

**మిర్యాలగూడ, ఆగస్టు 8 (జనం సాక్షి) :** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేశారు. మిర్యాలగూడ పోలీసులు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న పదిమంది నిందితుల అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్త కొత్త ఆలోచనలతో అద్భుతాలు సృష్టించాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. గంజాయి మాదకద్రవ్యాల వంటి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి అటు కుటుంబం ఇటు సమాజానికి భారంగా మారుతున్నారు. మాదకద్రవ్యాల పై నల్గొండ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన కార్యక్రమాల ద్వారా యువతను చైతన్య పరుస్తూ గంజాయి నిర్మూలన చేయాలని పట్టణాల నుండి గ్రామాల వరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అవగాహన చేపడుతుంటే యువత మాత్రం గంజాయికి బానిసలా మారుతున్నారు. అటువంటి వారిపై జిల్లా ఎస్పీ ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను మిర్యాలగూడ ప్రాంతంలో రెండు చోట్ల గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య వారి సిబ్బందితో తనిఖీలు చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమాన్ నాయక్, సింగార కాటంరాజు పట్టుకున్నారు వారి వద్ద నుండి 5 కేజీల 200 గ్రాములు మరియు మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సోమ నరసయ్య ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా కారంపూడి కి చెందిన మద్దూరు చంటి పట్టుకోవడం జరిగింది వీరు వద్ద నుండి రెండు కేజీల 200 గ్రాములు గంజాయి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. వీరు గంజాయి మరియు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారంతా ఒక గ్రూపుగా ఏర్పడి వారి జల్సాల కోసం బలిమెల ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే వీరికి గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడకు చెందిన షేక్ రియాజ్, మహమ్మద్, అర్షత్ అయూబ్, మహమ్మద్ సలీం అక్తర్, మహమ్మద్ జునైద్ అలీ, షేక్ అఫ్రోజ్, కుర్ర సందీప్ మహమ్మద్ సోహెల్, మహమ్మద్ నజీరుద్దీన్ బాబా, షేక్ సమీర్, మహమ్మద్ సమీర్, ఖానాపురం శరత్,వ్యక్తులు పరిచయం కాగా, వీరు కూడా గంజాయిని బలిమెల నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మిర్యాలగూడకు చెందిన వారు గంజాయిని కొని అధిక ధరకు ఇతరులకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో భూక్య హనుమాన్ నాయక్, సింగాల కాటంరాజు మరియు మద్దూర్ చంటి రెండు గ్రూపులుగా విడిపోయి మద్దూరు చంటి తన బైక్ మీద రెండు కిలోలతో మరియు భూక్య హనుమాన్ నాయక్ సింగాల కాటమరాజు కారులో ఐదు కిలోల గంజాయితో మిర్యాలగూడ పట్టణ పరిధిలో కస్టమర్లకు అందజేస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా రూరల్ మరియు టూ టౌన్ పోలీసులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. మరియు వారి వద్ద ఒక కారు, మూడు మోటార్ సైకిల్, 14 సెల్ ఫోన్లు స్వాదినపరుచుకొని గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అందులో మద్దూరు చంటి, సింగాల కాటంరాజు, ఆనంద్ గురు, భూక్య హనుమాన్ నాయక్ అను నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా యువత తల్లిదండ్రులకు మిర్యాలగూడ డి.ఎస్.పి సూచన చేశారు తమ పిల్లలు గాంజా అలవాటు ఉండి బయటికి వస్తే తమ పరువు పోతుందని కుటుంబానికి ఇబ్బంది కలుగుతుందని సోషల్ సిగ్మా తోటి బయటికి చెప్పకుండా దాచి పెడుతున్నారు అలాంటప్పుడు ఇలా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బంది పడతారు కనుక తల్లిదండ్రులు తప్పనిసరిగా ఎవరైనా గాంజా అలవాటు పడ్డట్టు అనుమానాలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కేసును జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ సోమ నరసయ్య మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై రాంబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి రెడ్డి కానిస్టేబుల్ కూర బాలకృష్ణ అక్బర్ బాషా, దస్రు నాయక్, బొంతు రమేష్, మహేష్, లక్ష్మయ్య , కుంచం సైదులు,రాజశేఖర్ సమాధి వెంకన్న నాగరాజు రాముల నాయక్ లను అభినందించారు..



# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం

- వర్షాకాలంలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి
- ఇసుక డంప్‌లను గుర్తిస్తే సీజ్ చేయాలి
- స్థానికంగా ఇసుక రీచ్ లను గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ కె.నర్సింహతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. వానాకాలం ప్రారంభమైనందున ఇసుకకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, హౌసింగ్, శాఖ,ఎంపీడీవోలు, తహసిల్దార్లతో సమన్వయం చేసుకుంటూ ఏ గ్రామానికి ఎన్ని ఇండ్లు అనుమతి ఇచ్చారో దానికి సరిపోను ఇసుక ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.మైనింగ్ శాఖ సహాయంతో ఇసుక బజారులను ఏర్పాటు చేసేందుకు ఆర్డీవోలు, తహసిల్దారులు స్థలాలను గుర్తించాలని అన్నారు.




నాగారం-పెరబోయిన గూడెం అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు పంపాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న జానపహాడ్,బెట్ట తండా, ముత్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్లకు, మున్నేరు వాగు రక్షణ గోడకు ఇరిగేషన్ శాఖకు ఇసుక అనుమతి ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమంగా డంపు చేస్తే అలాంటి ప్రాంతాలను గుర్తించి, వెంటనే సీజ్ చేసి అట్టి ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకి కేటాయించాలని అధికారులను ఆదేశించారు.ఇసుక రీచ్‌లలో ఆధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అనుమతి లేని ట్రాక్టర్లు ఇసుక తరలిస్తే మొదటిసారిగా 5000, రెండో సారి 15000, మూడోసారి 25000, నాలుగోసారి గుర్తిస్తే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సాండ్ టాక్సీ నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు.స్థానికంగా ఉన్న వాగులలో ఇసుక రీచ్ లను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి సూర్యాపేట జిల్లాలోకి ఇసుక రవాణా అనుమతి లేదని, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను ఎప్పటికప్పుడు అరికడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఓ పిడి వివి.అప్పారావు,ఆర్డీవో వేణుమాధవ్, డిపిఓ యాదగిరి,ట్రాన్స్ పోర్ట్ అధికారి జయప్రకాశ్ రెడ్డి,సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు,తహసీల్దార్లు, మైనింగ్ అధికారులు, భూగర్భ జల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే..



**ఖమ్మం, ఆగస్టు 8 (జనం సాక్షి) :** బీసీ కులస్తులకు పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.మున్నూరు కాపు కులస్థుల సమావేశం శుక్ర వారం కృష్ణ నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు మిగతా బీసీ కులస్తులను కలుపుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించేలా కృషి చేయాలన్నారు.మిగతా కులాల సహకారం తో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానమే లక్ష్యం గా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరుకాపుల కు ఎన్నికల్లో సముచిత స్థానాలు కేటాయించాలని,అప్పుడే ఆయా పార్టీల కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.దీనిపై కార్యాచరణ రూపొందించేందుకు త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మూలగుండ్ల శ్రీహరి,ఉప్పు మోహన్ రావు, చౌడవరపు వెంకటేశ్వర్లు, మెంతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఆగస్టు 8 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, పాల్గొన్నారు.

## ధర్మస్థలి ఘటనలపై న్యాయ విచారణ జరిపించాలి

**ఖమ్మం, ఆగస్టు 8 (జనం సాక్షి) :** కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలిలో జరిగిన అమానవీయ ఘటనలు, హత్యలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో - విచారణ జరిపించాలని ఎన్ఎస్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు - డిమాండ్ చేశారు. మతం మాటున మారణ హెూమం జరుగుతుందని ధర్మస్థలి హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని -డిమాండ్ చేస్తూ శు క్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పోటు కళావతి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ధర్మస్థలిలో అనేక మంది అమాయకుల ప్రాణాలను, మానాలను బలిగొన్నారని వారు ఆరోపించారు. మతం పేరుతో సుదీర్ఘ కాలం పాటు హత్యలు జరిగాయని ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకు రావడమే కాకుండా మతాన్ని అడ్డుపెట్టుకుని ఆగడాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీని వెనక ఉన్న ఏ స్థాయిలో ఉన్న వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, - నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, ఏఐటియుసి నాయకులు లక్ష్మి నారాయణ, ఐద్వా బాధ్యులు బండి పద్మ, మెరుగు రమణ, మాచర్ల లక్ష్మి, పెవోడబ్ల్యూ బాధ్యులు గోకినేపల్లి లలిత, బి. ఝాన్సీ, పి. లక్ష్మి, పిడిఎస్యు నాయకులు వెంకటేష్, యశ్వంత్, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, నాయకులు చింతల రమేష్, సుభాష్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర నుండి గుజరాత్‌కు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

- 30 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న వాడపల్లి పోలీసులు
- పోలీసుల అదుపులో రేషన్ బియ్యం దందా చేస్తున్న ఆరుగురు నిందితులు

**మిర్యాలగూడ, ఆగస్టు 8 (జనం సాక్షి) :** రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సర్కారు ఎన్ని చర్యలు తీసుకుంటుందో తమ దందా కొనసాగించడానికి బియ్యం మాఫియా అంతకన్నా ఎక్కువ ప్రయత్నాలు చేస్తోంది. ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుకుతూ దర్జాగా అక్రమ దందా సాగిస్తోంది. తాజాగా అధికారుల కళ్ళు గప్పేందుకు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సరిహద్దులు దాటిస్తూ సొమ్ము చేసుకుంటుంది. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముఠాను నల్గొండ జిల్లా వాడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు వాడపల్లిలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తలఖీ చేస్తున్న సిబ్బందికి లారీ నెంబర్ %+జీ03జఖ% 5312 తారసపడగా దానిని తనిఖీ చేయడంతో అందులో 300 క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్, పత్తిపాడు ఒట్టిచెరుకూరు మండలం చామలముడి గ్రామానికి చెందిన వెంకట సుబ్బారావుతో కలిసి పద్మజ రైస్ ట్రేడర్స్ గుమస్తాగా పని చేస్తూ అప్పి ఆటో



నడుపుకుంటూ పిడిఎస్ సంబంధించిన అన్ని విషయాలను లావాదేవీలు తెలుసుకొని పద్మజ రైస్ ట్రేడర్స్ మెలోని లీజుకు తీసుకొని మిల్లు ఓనర్ వెంకట సుబ్బారావు ఆదేశాలతో వట్టిచెరుకూరు నల్లపాడు లాలాపేట కాకాని పత్తిపాడుకు గ్రామాలలో మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కిలో 11 రూపాయల చొప్పున ప్రజా పంపిణీ బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని టాటా ఏసీ అప్పి ఆటోలలో పద్మజ రైస్ మిల్‌కు తరలిస్తూ రీసైక్లింగ్ చేసి ఆర్మూర్ ఒరిస్సా గుజరాత్ తమిళనాడు పుదుచ్చేరి కాకినాడ ప్రాంతాల్లో కిలోపు 35 రూపాయల చొప్పున అధిక ధరలకు అమ్మి అక్రమంగా లాభార్జన సాగిస్తున్నారు.వారు తమ వ్యాపారం సజావుగా జరగడానికి చెక్ పోస్ట్ ల వద్ద దాటించుటకు మరియు లోడింగ్ పాయింట్ల నుండి అన్లోడ్ పాయింట్ల వరకు ఎవరు ఆపకుండా పిడుగురాళ్లకు చెందిన మహేష్ రెడ్డి అనే పలుకుబడి కలిగిన వ్యక్తినీ నెలకు 3 లక్షల చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఈనెల 5వ తేదీన గుజరాత్ కు సుమారు 300 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా వాడపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు వాడపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నారు. నిందితులు ఖమ్మంపాటి శ్రీనివాస్, వెంకట సుబ్బారావు మహేష్ రెడ్డి, శ్రీనివాస్, డ్రైవర్ మనుబాయి లను అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. స్వాధీర్ణపరచుకున్న ప్రజా పంపిణీ బియ్యం విలువ సుమారు పది లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని రవాణా గాని అమ్మటం గాని కొనటం గాని చేసినట్లయితే సహించేది లేదని ఇట్టి వారికి ఎవరైనా సరే చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. మరియు తరచుగా చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేపడుతుందని అన్నారు. ఈ కేసును చేదించడంలో వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి త్రిపురారం ఎస్సై నరేష్ మరియు వారి సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి అమ్మడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**కమ్మర్పల్లి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** గంజాయి అమ్మడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు కమ్మర్పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి తెలిపారు.పూర్తి వివరాలను సీఐ పొన్నం సత్యనారాయణ వెల్లడిస్తూ శుక్రవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు మెట్పల్లి నుండి కమ్మరపల్లి కి స్కూటీపై గంజాయి అమ్మడానికి వస్తున్నారన్న సమాచారం తెలిసిన వెంటనే కమ్మర్పల్లి శివారులో ఎస్సై అనిల్ రెడ్డి సిబ్బందితో తనిఖీలు మొదలుపెట్టారు.కాసేపటికే ఒక స్కూటీపై ఇద్దరు వ్యక్తులు రాగా వారిని ఆపి బండిని తనిఖీ చేయగా డిక్కీలో నాలుగు గంజాయి ప్యాకెట్స్ సుమారు 20 గ్రాముల గంజాయి పట్టుకోవడం జరిగింది. నిందితులని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా బండి నడుపుతున్న వ్యక్తి ఏ వన్ నాంపేల్లి వికాస్ మెట్పల్లి చెందిన వ్యక్తి వద్ద కమ్మర్పల్లి కి చెందిన ఎటుగా షేక్ ఇమ్రాన్ తో కలిసి కమ్మర్పల్లిలో ఇంతకుముందు గంజాయి అమ్మడం జరిగిందని నిందితులు ఒప్పుకోవడం జరిగిందని వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్టు చేసిన కమ్మర్పల్లి ఎస్సైని సిబ్బందిని సిఐ అభినందించారు.






## తమిళనాడు టూర్

# రూ.14 వేలకే..

### పుదుచ్చేరి, చిదంబరం, మహాబలిపురంలో పర్యటన

**జనంసాక్షి:**తమిళనాడులోని పుదుచ్చేరి, మహాబలిపురం ప్రాంతాల్లోని దేవాలయాలు, బీచ్‌లను చూసే విధంగా ఐఆర్‌సీటీసీ కొత్త టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది. 'కోస్టల్ చార్మ్ ఆఫ్ తమిళనాడు' పేరిట ఈ ప్యాకేజీని తెచ్చింది. ఈ యాత్రలో పుదుచ్చేరిలోని అరోవిల్, అరోబిందో ఆశ్రమం, ప్యారడైజ్ బీచ్, నటరాజ స్వామి దేవాలయం, పిచావరం మడ అడవులతో పాటు మహాబలిపురంలోని స్థానిక పర్యాటక ప్రాంతాలు చుట్టిరావచ్చు. ఈ యాత్ర మొత్తం 4 రాత్రులు, 5 పగళ్లు కొనసాగుతుంది. గద్వాల్, జడ్చర్ల, కాచిగూడ, కర్నూలు, మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ల నుంచి ప్రతి గురువారం ట్రైన్ అందుబాటులో ఉంటుంది. టూర్ ముగిశాక మళ్లీ ఆయా స్టేషన్లలో దిగే వెసులుబాటు ఉంది. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 25 వరకు ప్రయాణానికి టికెట్లు అందుబాటులో ఉన్నాయి.

**ప్రయాణం ఇలా..**

కాచిగూడలో ప్రతి గురువారం సాయంత్రం 5 గంటలకు రైలు ప్రారంభమవుతుంది. రాత్రంతా ప్రయాణించాల్సి ఉంటుంది.రెండో రోజు ఉదయం 11.05 గంటలకు పుదుచ్చేరి స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి హొటల్‌కు తీసుకెళ్తారు. ఆ రోజు అరోవిల్, ఆరోబిందో ఆశ్రమం, పారడైజ్ బీచ్ వీక్షించడంతో రోజు పూర్తవుతుంది. రాత్రి పుదుచ్చేరిలోనే బస ఉంటుంది.మూడో రోజు హొటల్లో బ్రేక్‌ఫాస్ట్ చేసి.. అక్కడి నుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిదంబరంలోని నటరాజ స్వామి దేవాలయం, పిచావరం మడ అడవులను చూపిస్తారు. ఆ తర్వాత పుదుచ్చేరికి తిరిగి ప్రయాణం ఉంటుంది. అక్కడ కాసేపు షాపింగ్ చేసుకోవచ్చు (మీ సొంతంగా). మళ్లీ పుదుచ్చేరిలోనే బస ఉంటుంది.నాలుగో రోజు హొటల్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేశాక మహాబలిపురానికి ప్రయాణం ఉంటుంది. అక్కడ పాండవ రథాలు, సముద్రతీరంలోని ఆలయాన్ని సందర్శిస్తారు. తర్వాత చెంగల్పట్టుకు తీసుకెళ్తారు. మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి కాచిగూడకు తిరిగి ప్రయాణం ఉంటుంది. ఐదో రోజు ఉదయం 7.50 గంటలకు కాచిగూడ చేరుకోవడంతో యాత్ర పూర్తవుతుంది

# భారీ నష్టాల్లోకి మార్కెట్లు..

### టారిఫ్‌ల ఎఫెక్ట్‌తో పతనమైన షేర్ మార్కెట్




**జనంసాక్షి:**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల నష్టాల పరంపర కొనసాగుతోంది. రష్యా చమురు విషయంలో సమస్య పరిష్కారం అయ్యేంత వరకు భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. దీనికితోడు ఎఫ్ఐఐల వరుస అమ్మకాలు, క్యూ1 ఫలితాలు మదుపర్లను మెప్పించకపోవడం వంటి కారణాలతో సూచీలు వరుసగా ఆరో వారమూ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిఫ్టీ కీలక మద్దతు స్థాయి అయిన 24,400ను కోల్పోయింది. ఈ క్రమంలోనే మూడు నెలల కనిష్ఠానికి చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ సైతం రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.440 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 80,478.01 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,623.26) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 79,775.84 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 765.47 పాయింట్ల నష్టంతో 79,857.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 232 పాయింట్ల నష్టంతో 24,363.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.71గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. ఎన్టీపీసీ, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఐటీసీ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.99 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,387 వద్ద కొనసాగుతోంది.

### భారత్ నుంచి దిగుమతులపై అమెజాన్, వాల్‌మార్ట్ అనాసక్తి!

# ముఖం చాటేసిన వాల్‌మార్ట్, అమెజాన్




**జనంసాక్షి:**భారత ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50శాతం సుంకాలతో వ్యాపార వర్గాల్లో గందరగోళం నెలకొంది. ఈ భారాన్ని ఎగుమతిదార్లు చెల్లించాలా.. దిగుమతి సంస్థలు మోస్తాయా అన్నది తెలియని అయోమయం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా రిటైల్ వ్యాపార దిగ్గజాలు అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతానికి భారత్ నుంచి స్టాక్ దిగుమతులను నిలిపివేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తులపై ఎగుమతులను నిలిపివేయాలని కోరుతూ అమెరికా వ్యాపారసంస్థలు భారత టోకు వర్తకులకు లేఖలు, మెయిల్స్ పంపినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. వాల్‌మార్ట్, అమెజాన్, టార్గెన్, గ్యాప్ వంటి సంస్థలు ఈ సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. సుంకాల పెంపుతో ఉత్పత్తులపై పడే అదనపు భారాన్ని మోసేందుకు కొనుగోలుదారులు సిద్ధంగా లేరని సమాచారం. ఆ ఖర్చును ఎగుమతిదారులే భరించాలని ఆయా సంస్థలు డిమాండ్ చేస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. ట్రంప్ సుంకాల పెంపుతో అమెరికాలో భారత ఉత్పత్తుల ధరలు దాదాపు 30 నుంచి 35శాతం మేర పెరిగే అవకాశం ఉంది. దీంతో కొనుగోళ్లు ఆగిపోతే.. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే ఆర్డర్లు 40-50శాతం తగ్గే అవకాశం ఉందని వస్త్ర పరిశ్రమ వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫలితంగా ఆయా రంగాలకు 4-5 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లనుంది.భారత్‌లో వెల్‌స్పన్ లివింగ్, గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండోకౌంట్, ట్రైడెంట్ వంటి ప్రధాన టెక్స్‌టైల్ ఎగుమతిదారు సంస్థలు తమ విక్రయాల్లో 40-70శాతం అమెరికాకే పంపిస్తున్నాయి. ఇప్పుడు సుంకాల పెంపు తో తమకు అగ్రరాజ్యం నుంచి వచ్చే ఆర్డర్లు తగ్గుతాయని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇప్పటివరకు భారతీయ దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తులకు అమెరికా అతిపెద్ద దిగుమతిదారుగా కొనసాగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి ఈ రంగంలో 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు వెళ్లగా.. ఇందులో 28 శాతం అమెరికాకే చేరాయి. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై 20శాతం టారిఫ్‌లు ఉన్నందున.. అమెరికా సంస్థలు టెక్స్‌టైల్ ఉత్పత్తుల కోసం ప్రత్యామ్నాయాలు ఆలోచించే అవకాశం ఉంది.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 25శాతం సుంకాలను విధించిన ఆయన.. ఇటీవల దాన్ని 50శాతానికి పెంచారు. గతంలో ప్రకటించిన 25శాతం టారిఫ్‌లు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా.. అదనపు సుంకాలు ఈనెల 27 నుంచి అమలుచేస్తామని ట్రంప్ వెల్లడించారు. ఈ టారిఫ్‌ల ప్రభావంతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది.

# 'మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్ ఏఐ తినేస్తుంది'..

### మస్క్ వ్యాఖ్యలపై స్పందించిన సత్య నాదెళ్ల

**జనంసాక్షి:**ఓపెన్ ఏఐ సంస్థ తాజాగా తన పవర్‌ఫుల్ ఏఐ మోడల్ 'చాట్‌జీపీటీ-5'ని పరిచయం చేసింది. ఈ నేపథ్యంలో టెస్లా, ఎక్స్‌ఏఐ సంస్థల సీఈఓ ఎలాన్ మస్క్ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఓపెన్ ఏఐ మైక్రోసాఫ్ట్‌ను ఏదో రోజు తినేస్తుంది' అంటూ ఆయన ఎక్స్ వేదికగా విమర్శించారు. దీనిపై సత్య నాదెళ్ల కూడా అదేస్థాయిలో స్పందించారు. ఇంతకీ ఏం జరిగిందంటే?జీపీటీ-5 విడుదల, పనితీరు, సామర్థ్యం గురించి మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ రోజు నుంచి జీపీటీ-5.. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్, కోపైలట్, వంటి అన్ని ప్లాట్‌ఫాంల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇది మా భాగస్వామి ఓపెన్‌ఏఐ నుంచి వచ్చిన అత్యంత శక్తిమంతమైన మోడల్ అని ఆయన పేర్కొన్నారు. ఇది విశ్లేషణ, కోడింగ్, చాట్ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తుందని తెలిపారు. ఇది మైక్రోసాఫ్ట్‌లో శిక్షణ పొందిన మోడల్ అన్నారు.జీపీటీ-5ని ఉద్దేశిస్తూ ఎలాన్ మస్క్ స్పందించారు. 'ఏదో ఓ రోజు ఓపెన్‌ఏఐ మైక్రోసాఫ్ట్‌నే తినేస్తుంది' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓపెన్‌ఏఐపై ఎప్పటిలానే తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. మస్క్ చేసిన వ్యాఖ్యలపై సత్య నాదెళ్ల కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. 'దీనికోసం గత 50 ఏళ్లుగా చాలామంది ప్రయత్నిస్తున్నారు. ప్రతిరోజూ కొత్తగా నేర్చుకోవడం, భాగస్వాములు కావడం, పోటీపడడం కొనసాగుతోంది"

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.45 | ₹ 4.47 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 94,700 (22 క్యారెట్లు) | ₹ 1,03,310 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,27,000

# టాప్‌లో టాటా ఈవీ..

దిల్లీ: దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా విద్యుత్ కార్ల కొనుగోలుకు ముందుకొచ్చే వారి సంఖ్యలో భారీ వృద్ధి నమోదైంది. గతేడాది జులైతో పోలిస్తే ఈ సెగ్మెంట్‌లో రిటైల్ విక్రయాల్లో 93 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు జులై నెలకు సంబంధించిన గణాంకాలను ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ శుక్రవారం వెలువరించింది. గతేడాది జులైలో 8037 విద్యుత్ కార్లు అమ్ముడవ్వగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 15,528 యూనిట్లకు పెరిగింది. ఈ విభాగంలో 6,047 యూనిట్ల అమ్మకాలతో టాటా మోటార్స్ అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఇదే నెలలో 5100 యూనిట్లను టాటా మోటార్స్ విక్రయించింది. ఎలక్ట్రిక్ టూవీలర్ సెగ్మెంట్‌లో మాత్రం గతేడాదితో పోలిస్తే విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. గతేడాది 1.07 లక్షల యూనిట్లు అమ్ముడవ్వగా.. ఈసారి ఆ సంఖ్య 1.02 లక్షలకు తగ్గింది. టీవీఎస్ మోటార్ 22,256 యూనిట్లను విక్రయించడం ద్వారా మార్కెట్ లీడర్‌గా నిలిచింది. గతేడాది జులైలో టీవీఎస్ 19,655 యూనిట్లను విక్రయించింది.ఇక త్రీవీలర్ సెగ్మెంట్‌లో గతేడాదితో పోలిస్తే 9 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది 63,675 యూనిట్లు అమ్ముడవ్వగా.. ఈ సారి విక్రయాల సంఖ్య 69,146 యూనిట్లకు పెరిగింది. ఈ సెగ్మెంట్‌లో 9,766 యూనిట్లను విక్రయించింది

### అమెరికా నుంచి ఆయుధ కొనుగోలు

# ఆపలేదు

తోసిపుచ్చింది. ఆ దేశం నుంచి ఆయుధాలు, యుద్ధ విమానాలు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్ నిర్ణయించినట్లు 'రాయిటర్స్' వెలువరించిన కథనం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది.అమెరికా సుంకాల విధింపుపై నేపథ్యంలో ఆ దేశం నుంచి ఆయుధాలు, యుద్ధ విమానాలు కొనుగోళ్లను నిలిపివేయాలని నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనం వెలువరించింది. ఆయుధాల కొనుగోళ్లకు సంబంధించి త్వరలో అమెరికా వెళ్లేందుకు సిద్ధమైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా తన పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. అయితే, అలాంటిదేమీ లేదంటూ తాజాగా రక్షణ శాఖ క్లారిటీ ఇచ్చింది.



### అమెరికా-ఉక్రెయిన్‌ల మధ్య రక్షణ సహకారం

# మరో మలుపు

**జనంసాక్షి:**అమెరికా-ఉక్రెయిన్ మధ్య రక్షణ సహకారం మరో మలుపు తిరిగింది. ఉక్రెయిన్‌కు పంపాల్సిన ఆయుధాలను తిరిగి అమెరికా డిఫెన్స్‌కు మళ్లించే ప్రక్రియ షురూ అయ్యింది.పెంటగాన్ అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ - రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య త్వరలో జరగబోయే భేటీ నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం ఆసక్తిని రేపుతోంది.గత నెలలో వాషింగ్టన్‌లోని రక్షణ శాఖలో వెలువడిన ఓ రహస్య మెమో బయటకు వచ్చింది. ఉక్రెయిన్‌కు వెళ్ళాల్సిన కొన్ని రకాల ఆయుధాలను తిరిగి అమెరికా రక్షణ నిల్వల్లోకి మళ్లించే నిర్ణయం తీసుకున్నట్లు ఈ మెమో వెల్లడించింది. ఎల్‌బ్రిడ్జ్ కొల్బీ, అమెరికా రక్షణ విధానాల ప్రధాన అధికారి ఈ మెమో పై సంతకం చేశారు.ఈ నిర్ణయం అమలైతే ఉక్రెయిన్ కోసం కేటాయించిన బిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాలు అమెరికాలో డిఫెన్స్ నిల్వలను నింపడానికి ఉపయోగపడతాయి. ఉక్రెయిన్‌కు అధికంగా సాయం చేస్తే, అమెరికా వద్ద తక్షణ రక్షణ అవసరాల కోసం కీలకమైన సామగ్రి కొరత ఏర్పడుతుందన్నది పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది.వాటిలో ముఖ్యంగా ఇంటర్సెప్టర్ క్షిపణులు, వాయు రక్షణ వ్యవస్థలు, ఆర్టిలరీ గోళాలు ఉన్నాయి. గత నెలలో రక్షణ మంత్రి పీటె హేగ్‌సెత్, ఉక్రెయిన్‌కి పంపాల్సిన పెద్ద ఆయుధాల ప్యాకేజీని తాత్కాలికంగా నిలిపివేశారు. ఇది కొల్బీ మెమో ప్రకారం తీసుకున్న నిర్ణయమే. కొల్బీ ఎప్పటినుంచో ఉక్రెయిన్‌కు అధిక ఆయుధ సహాయం ఇవ్వడంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వచ్చారు.అయితే, ఈ నిర్ణయం బయటకు రాగానే అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకున్నారు. రష్యా దాడులు రోజువారీగా జరుగుతున్న వేళ, ఉక్రెయిన్‌కి రక్షణాత్మక ఆయుధాలను నిరంతరం అందిస్తామని అమెరికా హామీ ఇచ్చింది. అదే కాకుండా, నాటోతో కొత్త ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. ఉక్రెయిన్‌కి అవసరమైన ఆయుధాలను అమెరికా తయారు చేస్తుంది. వాటి ఖర్చు యూరోపియన్ మిత్రదేశాలు భరిస్తాయి. ఈ ప్రణాళిక విలువ బిలియన్ల డాలర్లు దాటే అవకాశం ఉండటంతో ఈ ఒప్పందం ఎలా అమలవుతుందనే దానిపై అనేక సందేహాలు నెలకొన్నాయి.





### అంటార్కిటికావేడి

# వేడి పూరీ, ఛోలే..

**జనంసాక్షి:**అంటార్కిటికా లోని భారత పరిశోధనా కేంద్రంలో ఉత్తర భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందిన ఒక ప్రసిద్ధ వంటకాన్ని వడ్డించడం విశేషంగా నిలిచింది.అంటార్కిటికాలోని భారత పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న ఒక వైద్యుడు, దక్షిణ ధృవం వద్ద తన జీవితం గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచు కున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట సందడిగామారింది. అంటార్క్ టికాలోని ఘనీభవించిన ప్రకృతి దృశ్యాలే కాదు, ఇంట్లో వడ్డించినట్టుగా వేడి వేడి పూరీ చోలే కూరను బ్రేక్‌ఫాస్ట్‌గా వడ్డిస్తుందట.డా. రాహుల్ జైన్ తన ఇన్‌స్టాలో షేర్ చేసిన వీడియోలో మైత్రి సెంటర్‌లో పూరీలు ఛోలే కర్రీని చూపించారు. ఒక వ్యక్తి తాజా పూరీలు తయారు చేస్తున్నట్లు కనిపించింది. "బయటేమో30 డిగ్రీల సెల్సియస్, చల్లగాలులు మరి లోపల వైబ్స్? వేడి వేడి పూరీ, ఛోలే విత్ చాయ్.. నోస్టాల్జియా. ఘనీభవించిన రోజును రుచికరమైన జ్ఞాపకంగా మార్చినందుకు మా మాస్టర్ చెఫ్‌కు ధన్యవాదాలు. రుచిని మించింది మంచి ఆహారం..ఈ వెచ్చదనం మన సొంత ఇల్లు లాంటిది"అంటూ రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు కూడా ఆనందంగా స్పందించారు.ఆ మంచు ప్రదేశంలో వేడి వేడి పూరీ ఛోలే సూపర్ అని కొందరు, అంటార్కిటికాలోని చోలే పూరి నా ఆత్మను నా శరీరాన్ని విడిచిపెట్టడానికి అనుమతిస్తుంది. మీరు దానితో ఒక కప్పు గరం..గరం.. అద్రక్ చాయ్ తాగారా సార్?" అని మరొకరు,"జీవితంలో ఏదో ఒక సమయంలో అంటార్కిటికాలోఛోలే పూరి తినేలాగా ఏదో ఒకటి చేయాలి" అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. "ఇది 'విద్యాపరమైన నైపుణ్యం' మాత్రమే భరించగల ధనవంతుల స్థాయి' అని మరో కామెంట్ కూడా వచ్చింది.భారతదేశం అంటార్కిటికాలో "మైత్రి","భారతి" అనే రెండు పరిశోధనా కేంద్రాలున్నాయి. ఇక్కడ పరిశోధకులు, సిబ్బందికి సాంప్రదాయ భారతీయ వంటకాలు అందిస్తారు. పూరీలోకి కూరగా మసాలా శనగలు (ఛోలే) కూరను వడ్డిస్తారు.

### ఆకలి కేకల మధ్య ఘర్షణలకు

# ఇజ్రాయెల్ స్వల్ప విరామం



గాజా: ఇజ్రాయెల్ సైన్యం గాజాలో నిరంతర దాడులు కొనసాగిస్తోంది. అయితే ఈ ప్రాంతంలో ఆకలికేకలు మిన్నంటుతున్న తరుణంలో.. ఇ?క్కడి మూడు జనావాస ప్రాంతాలలో రోజుకు 10 గంటల పాటు ఘర్షణలకు ఇజ్రాయెల్ సైన్యం పరిమిత విరామం ఇచ్చింది.21 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్ తీరుపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఇజ్రాయెల్ తన దూకుడు తనాన్ని నెమ్మదింపజేస్తోంది.గాజా భూభాగంలోకి ప్రవేశించే మానవతా సహాయం స్థాయిని పెంచడానికి ఇక్కడి మూడు ప్రాంతాలలో వ్యూహాత్మక విరామాన్ని ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఆదివారం నుండి తదుపరి నోటీసు వచ్చే వరకు ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ఈ విరామం ఉంటుందని తెలిపింది. అలాగే బాధితులకు సహాయం అందించేందుకు సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేస్తామని సైన్యం తెలిపింది. గాజాలో సంభవిస్తున్న కరువుపై ఆహార నిపుణులు ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్నారు. అయితే హమాస్ తన పాలనను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపిస్తూ, ఇజ్రాయెల్.. గాజాకు అందే సహాయాన్ని పరిమితం చేసింది.ఇటీవలి కాలంలో గాజాకు సంబంధించి ఇంటర్నెట్‌లో కనిపిస్తున్న చిత్రాల్లో కృశించిన పిల్లల చిత్రాలు అందరినీ కలచివేశాయి. ఇజ్రాయెల్ తీరుపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. కాగా ఇజ్రాయెల్ సహాయ ఆంక్షలను సడలించడానికి తీసుకున్న చర్యలను ఐక్యరాజ్యసమితి ఆహార సంస్థ స్వాగతించింది. అంతర్జాతీయ ఒత్తిడి అనంతరం ఇజ్రాయెల్ గత మేలో గాజా దిగ్బంధనను కొద్దిగా సడలించింది. నాటి నుంచి ఐక్యరాజ్యసమితి, ఇతర సహాయ బృందాలు దాదాపు 4,500 ట్రక్కుల మానవతా సహాయాన్ని పంపాయి. ప్రపంచ ఆహార కార్యక్రమం ఒక ప్రకటనలో.. గాజా జనాభాలో



### చైనాలో పోటెత్తిన

# మెరుపు వరదలు

**జనంసాక్షి:**వరుణుడు పగబట్టాడేమో అనేంతగా చైనా భారీ వర్షాలతో అతలాకుతలం అవుతోంది. కిందటి నెలలో ఉత్తర బీజింగ్‌లో కురిసిన భారీ వర్షాలకు 44 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే.తాజాగా.. మెరుపు వరదలు పోటెత్తి పది మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు గల్లంతు కాగా.. వాళ్ల ఆచూకీ కోసం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చైనా గాన్సు ప్రావిన్స్‌లో శుక్రవారం ఇది చోటు చేసుకుంది.చైనాలో శుక్రవారం ఘోరం జరిగింది. మెరుపు వరదలు పోటెత్తడంతో పది మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో జనాల ఆచూకీ లేకుండా పోయింది. దీంతో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అన్నిరకాల మార్గాలతో సహయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం గాన్సు ప్రావిన్స్‌లోని యూజోంగ్‌లో కుంభవృష్టి కురిసింది. ఫలితంగా శుక్రవారం వేకువ జామునే మెరుపు వరదలు పోటెత్తాయి. వరదల ఉధృతికి లాంఝౌ నగర శివారులో కొండ చరియలు విరిగిపడినట్లు అక్కడి మీడియా సంస్థ సీసీటీవీ కథనాలు ఇస్తోంది. జింగ్‌లాంగ్ పర్వత శ్రేణి గుండా నాలుగు గ్రామాలకు కరెంట్, సెల్‌ఫోన్ సేవలు నిలిచిపోయాయి.చైనాలో సాధారణంగా జూన్ నుంచి ఆగస్టు దాకా వానలు కురుస్తుంటాయి. ఈ కాలంలో దక్షిణ, తూర్పు ప్రాంతాలు మాన్‌సూన్ ప్రభావానికి లోనవుతాయి. తద్వారా భారీ వర్షాలు కురుస్తాయి. అయితే.. ఈసారి గాలి ప్రవాహ మార్పులు అంటే.. పశ్చిమ గాలులు, సముద్రపు తేమ గల గాలులు ఒకే ప్రాంతంలో కలుస్తుండడం వల్ల వర్షాలు అధికంగా పడుతున్నాయి.గ్వాంగ్‌డాంగ్, గుయాంగ్సీ, హునాన్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. కొన్ని చోట్ల 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ స్థాయికి మించి ఉంది.చైనా భారీ వర్షాలు, పోటెత్తిన వరదలు తీవ్ర స్థాయిలో ప్రజల జీవితం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. వరదల వల్ల చైనాకు ఇప్పటిదాకా 54.11 బిలియన్ యువాన్ (ఆరున్నర లక్షల కోట్లకు పైగా) నష్టం వాటిల్లిందని అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ తెలిపింది. వరదల వల్ల సుమారు 80 వేలమందిని పునరావాస కేంద్రాలకు తరలించారు

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
9 ఆగస్టు 2025

# ఖబర్దార్ దుబ్బాక ఎమ్మెల్యే

- టిఎన్జీవోస్ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ దొంత నరేందర్
- కలెక్టర్‌కు ప్రభుత్వ అధికారులకు నాన్ గెజిటెడ్, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ అండగా ఉంది
- బహిరంగ క్షమాపణ చెప్పాలి అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి
- నినాదాలతో మారుమోగిన కలెక్టరేట్ కార్యాలయం



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 8 (జనం సాక్షి):** కలెక్టర్ మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడిన దుబ్బాక ఎమ్మెల్యే ఖబర్దార్... జిల్లా కలెక్టర్కు, ప్రభుత్వ అధికారులకు జిల్లా టీఎన్జీవో సంఘం అండగా ఉంటుందని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో భోజన విరామ సమయంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై నిరసనలు తెలియజేస్తూ టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈనెల 7వ తేదీన మెదక్ కలెక్టరేట్ కార్యాలయ ధర్నా చౌక్ వద్ద టిఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా నిర్వహించారు ఆ సమావేశంలో దుబ్బాక శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలకు నిరసనగా ముక్తకంఠంతో ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మెదక్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాల పట్ల జవాబుదారితనం పారదర్శకత లక్ష్యంగా మెదక్ జిల్లాలో ప్రగతి పాలన అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ సమిష్టిగా కృషి చేస్తారని అటువంటి సమర్థ వంతమైన పాలన అందిస్తున్న జిల్లా కలెక్టర్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని తెలిపారు. ఇకముందు ఏ ప్రభుత్వ అధికారికైనా అన్యాయం జరిగితే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారికి అండగా మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ అండగా ఉండటంతో పాటు వారిని రక్షించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకతీతంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో ప్రభుత్వ అధికారులు అమలు చేస్తారన్నారు. మెదక్ జిల్లా ప్రభుత్వ అధికారులు విధుల పట్ల చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ విటల్, టీఎన్జీవో సెక్రెటరీ రాజ్ కుమార్, క్లాస్ ఫోర్త్ అధ్యక్ష కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్ అలీ, ఎస్ టి యు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, టి టి యు అధ్యక్షులు శివయ్య, టిఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజాలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు జంగం నగేష్, గోపాల్, శ్రీహర్ష ధనుంజయ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

### పార్టీ శ్రేణులకు జహీరాబాద్ ఎమ్మెల్యే దిశా నిర్దేశం

**న్యాల్ కల్, ఆగస్టు 08, (జనం సాక్షి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా విజయమే లక్ష్యంగా పార్టీ నేతలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నేత, జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్ తో కలసి మండలంలోని రాఘవపూర్, హుస్సాపూర్, చాల్కి గ్రామాల్లో పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అధిక వర్షంతో పాడైన పంటలు, రోడ్ల దుస్థితి, తదితర సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి ముందుకు సాగాలని సూచించారు. అధిక వర్షంతో పాడైన పలు పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సుధాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మల్లయ్య, అశోక్ పాటిల్, కైరుద్దీన్, దత్త రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ హై స్కూల్‌లో ఘనంగా ముగిసిన సీబీఎస్ఇ 7 క్లస్టర్

## టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 8 (జనంసాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో విధాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి ఎదురయ్యేటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తద్వారా వారు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకొని ఉత్తమ స్థానాలలో స్థిరపడవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ సీబీఎస్ఈ లో గత మూడు రోజులుగా కొనసాగుతున్నటువంటి సీబీఎస్ఇ క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టేబుల్ టెన్నిస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని ప్రొఫెషనల్ క్రీడగా పరిగణించడం జరుగుతున్నదని వారు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో టేబుల్ టెన్నిస్ పట్ల చాలా మంది మక్కువ చూపెడుతున్నారని ముఖ్యంగా ఈ క్రీడా ద్వారా చక్కటి వ్యాయామం తో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**టీం ఈవెంట్స్ విజేతలు అండర్ 14..**

**మొదటి స్థానం, బంగారు పతకాల విజేతలు** : విపిఎస్ పబ్లిక్ స్కూల్ – విజయవాడ. ద్వితీయ స్థానం, రజత పతకాల విజేతలు. టైం స్కూల్, రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా. అండర్ 17 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం, బంగారు పతకాల విజేతలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్– పెద్దాపురం– తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, రజత పతక విజేతలు సర్ సిఆర్, రెడ్డి పబ్లిక్ స్కూల్ పశ్చిమగోదావరి. అండర్ 19 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం, బంగారు పతకాలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్ పెద్దాపురం – తూర్పుగోదావరి జిల్లా.

**ద్వితీయ స్థానం, రజిత పతకాలు..**

**సర్ సిఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూల్–పశ్చిమగోదావరి :** వ్యక్తిగత పోటీల విజేతల వివరాలు. అండర్ 14 బాలికల విభాగం శీలం మనస్వి – ప్రథమ స్థానం, బంగారు పతకం, అండర్ 17 బాలికల విభాగం– ఎం శాంతి జ్యోతి మొదటి స్థానం బంగారు పతకం : అండర్–19 ఎం.దర్శిక మొదటి స్థానం, బంగారు పతకం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు అండర్ 14 మంచి ఎస్. మనస్వి, రిద్దిటోరో, కే నైనా, వంశిక అండర్ 17 జి.వర్షిక, ఎస్.తనిష్క, ఎం.దాస్, మిద్ది శాంతి జ్యో తి అండర్ 19 బాలికలు విభాగం టి.సాయి సుదీక్ష, కె.రిషికాతులసి, ఎం మాండవలినేషియా, ఎం. దర్శిక ఈ కార్యక్రమంలో పరిశీలకులు పద్మారావు, చీఫ్ రెఫరీ శంకర్, అసోసియేట్ చీఫ్ రెఫరీ రామ చంద్ర రావు, ఎంపైర్లు బాబురావు, ఒతినేల్, ఎండి గౌస్, రామ్మూర్తి, కె.రవి, గంగారాం వివిధ పాఠ శాలల ప్రతినిధులు, కోచ్‌లు మేనేజర్లు, తల్లితండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు. చక్కటి ఆతిథ్యం అందించినటువంటి ఆల్ఫోర్స్ హైస్కూల్ యజమానానికి వివిధ పాఠశాలల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

### బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి

## శవాలపై పేలాలు ఏరుకున్నట్టున్నది

**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ 2021 ప్రకారం నోటీసులు జారీ చేశారు.**

**హస్నాపురం కాలనీ, బతుకమ్మ కాలనీ సందర్శించి వారికి పూర్తి భరోసా కల్పించిన సుడా చైర్మన్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 08 (జనంసాక్షి) :** మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ, బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా, కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెయిన్ బో, నేతాజీ విద్యా నికేతన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**బొంరాస్ పేట,ఆగస్టు 8 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాల,దుద్యాలలోని నేతాజీ విద్యా నికేతన్ పాఠశాలల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష... మనమందరం దేశానికి రక్ష అంటూ ఒకరికొకరు ముందస్తు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.రాఘవేందర్ యాదవ్, ఉపాధ్యా యులు హైమద్, అన్వర్, జనార్ధన్, స్వరూప, కవిత, అపర్ణసనా, శ్రీలత, సాగరిక, సరస్వతి, శ్వేత, రఘు, శ్రీనివాస్, ఎం. అనూష, పద్మ, డి.అనూష తదితరులు ఉన్నారు.



## క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలి

- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి
- నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత కల్పించాలి
- రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక జనరల్ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనం నిర్మాణం పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షించాలని అన్నారు. పిహెచ్‌సి, అర్బన్ హెల్త్ సెంటర్‌లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని అన్నారు. జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా జరిగే అవకాశం ఉన్నందున తబితం ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు పాల్గొన్నారు.



## పాశుద్ధ్య కార్మికుల సేవలు వేల కట్టలేనివి

### రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**శివంపేట ఆగస్టు 8 జనంసాక్షి:** పంచాయతీ పరిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివాని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివంపేటలోని రైతు వేదికలో శుక్రవారం కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సఫాయికి సలాం పేరుతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సఫాయిల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తామని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పరిసరాల పరిశుభ్రత ఎంతో శ్రమతో కుడుకొని ఉందన్నారు. వారి సమస్యలను మంత్రి సీతక్క ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని కోదండ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీరెడ్డి మాట్లాడుతూ వచ్చే శీతాకాలంలో గ్రామ పంచాయతీ కార్మికులకు తన సొంత డబ్బులతో స్వెటర్లను పంపిణీ చేస్తానని సభలో ప్రకటించారు. వారి సమస్యలను నెలనెలా వేతనాలు వచ్చేలాగా రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాజ్యాంగంలో అనేక పంచాయతీరాజ్ చట్టాలను స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తన హాయంలో రూపొందించడం జరిగిందన్నా విషయాన్ని వారు గుర్తు చేశారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానాన్ని మళ్లీ గుర్తు చేయడం పట్ల కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీ కాంతారావును పలువురు వక్తలు అభినందించారు. ఆ తర్వాత పంచాయతీ కార్మికులకు, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ తరపున మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి రాజు యాదవ్, నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, బీ. అంజయ్య. ఎండి దావూద్, మోహన్, జిల్లా రైతు సంఘాల రక్షణ సమితి అధ్యక్షులు మైసయ్య యాదవ్, మిరియాల చంద్రశేఖర్, ఏవో లావణ్య, పంచాయతీ కార్మికులు, మహిళలు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వర్తకులు, వినియోగదారుల కోసమే రైతు బజార్





- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- నగరంలోని రైతు బజార్లు, బస్తీ దవాఖానలను పరిశీలించిన కలెక్టర్


**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 08 (జనం సాక్షి) :** రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, వినియోగదారులకు నేరుగా తక్కువ ధరలకే కూరగాయలు, పండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లను వర్తకులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రైతు బజార్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వీటితో పాటు హమాల్ వాడి లోని వీధి వ్యాపారుల వర్తక సముదాయం, పాత గంజులో కొనసాగుతున్న మార్కెట్ లను, ఖలీల్ వాడిలో నిర్మితం అవుతున్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ సముదాయ భవనాన్ని పరిశీలించారు. చాలా చోట్ల రైతు బజార్లను కూరగాయల విక్రేతలు వినియోగించడం లేదని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను ఆరా తీశారు. వినియోగదారులు రైతు బజార్ల లోపలికి రావడం లేదని, రోడ్లకు అనుకుని ఇరువైపుల గల దుకాణాల నుండే కూరగాయలు కొంటున్నారని, దీనివల్ల తాము కూడా రోడ్ల పక్కన అమ్మకాలు జరపాల్సి వస్తోందని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే, రోడ్ల పక్కన విక్రయాలు జరపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లను వినియోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కూరగాయలు, పండ్ల విక్రేతలు అందరూ రోడ్ల పక్కన కాకుండా రైతు బజార్ లలో అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు అమ్మకాలు, నాణ్యత, శుభ్రత వంటివి పాటిస్తూ, అందరూ రైతు బజార్లలోనే విక్రయాలు జరిపితే, వినియోగదారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ వసతులు తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి, సూచనలు చేశారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా వినియోగదారులకు తాజా కూరగాయలు అందేందుకు రైతు బజార్లు వేదికగా నిలవాలని సూచించారు. రైతు బజార్ల అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పాత గంజు ప్రాంతంలో ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు డీ–మార్కింగ్ చేయాలని సూచించారు. అన్ని రైతు బజార్లు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు నగరంలోని నాందేవ్ వాడ, గౌతంనగర్ లలో కొనసాగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులు మందకొడిగా సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకుముందు నాగారం 300 క్వార్టర్స్ లోని బస్తీ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి సంస్థ వాస్తవ లాభాలు ప్రకటించాలి

- కార్మికులకు 35శాతం వాటా ఇవ్వాలి
- గనులపై ధర్నాలతో వినతిపత్రాలు అందించిన సిఐటియు
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికుల వాటా 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి వినతి పత్రాలు అధికారుల ద్వారా మేనేజింగ్ డైరెక్టర్ గారికి, అందించడం జరిగింది, ఈ కార్యక్రమం సందర్భంగా జీడికే.2 ఇంక్లైన్ కార్మికులను ఉద్దేశించి తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లాభాలు ప్రకటించకపోవడానికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు యాజమాన్య నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, లాభాలు ప్రకటింప చేయడంలో వాటా ఇప్పించడంలో విఫలమైన గుర్తింపు ప్రాధ్న సంఘాలు కార్మికుల ముందు మొసలి కన్నీరు కారుస్తూ మేము కూడా నిరసన వ్యక్తం చేస్తున్నాం నల్ల బ్యాడ్జీలు పెడుతున్నాం అంటే మరి మీరు గెలిచింది ఎందుకో కార్మికులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు, నీకు చేతకాకుంటే కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలకు దించాలి తప్ప మీరు కూడా నిరసన తెలపడం కార్మికులను మభ్య పెట్టేందుకు తప్పుదోవ పట్టించేందుకే మీ కార్యక్రమాలు తెలియజేస్తున్నాయి అన్నారు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక సమస్యలతోటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీబీఎస్ఈ సిలబస్ స్కూల్ ఏర్పాటు చేసి కనీసం బస్సు సౌకర్యం కల్పించలేని పరిస్థితి యజమాన్యం కల్పిస్తుందని, మొన్న జరిగిన మెడికల్ బోర్డులో దాదాపు 50 మంది కార్మికులను మెడికల్ అన్ఫిట్ చేయకుండా 10 నెలల కాలంలో కనీసం సగం జీతం కూడా చెల్లించకుండా అన్యాయం చేశారని, సొంతింటి పథకం అలవెన్సుపై ఇన్కంటాక్స్ రద్దు తదితర అంశాల మీద స్ట్రక్చర్ సమావేశాలలో కమిటీలు వేశామనే పేరుతో కాలయాపన తప్ప మీరు చేసింది ఏమీ లేదని తెలియజేశారు, కార్మికులు పోరాటం చేయకుండా ఏ ఒక్క హక్కు కూడా రాలేదని పోరాటంతోనే హక్కులు రక్షించబడతాయని, సిఐటియు పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు అనేకమంది యూనియన్ లో చేరుతున్నరని ఈరోజు ఓర్మెన్ మధు బాబు తో సహా పదిమంది కార్మికులు యూనియన్ లో చేరడాన్ని ఆహ్వానిస్తూ అభినందిస్తున్నామన్నారు, ఇప్పటికైనా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యజమాన్యం ప్రభుత్వంతో చర్చించి లాభాలు ప్రకటించి 35% వాటా తక్షణమే చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున సింగరేణి వ్యాప్తంగా ధర్నాలు చేసి పోరాటం ద్వారా సాధిస్తామని హెచ్చరించారు, అనంతరం ర్యాలీగా వెళ్లి గని మేనేజర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది, ఈ కార్యక్రమలు ఆర్జీవన్ బ్రాంచ్ లో %+ఎస–2ూ%, 11, ఇంక్లైన్ లో జరిగింది, ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, వంగల రామన్న, పి శ్రీనివాసరావు, అనబోయిన శంకర్, బూర్గుల రాములు, వంగల శివరామిరెడ్డి, జి దుర్గాప్రసాద్, పిండం సమ్మయ్య, తిప్పారపు రాజు, జంగాపల్లి మల్లేష్, ఇప్పలపల్లి సతీష్ కుమార్, సిహెచ్ లక్ష్మణ్, పోలేటి నరేష్, మెరుగు కుమార్, బొంకూరు సురేష్, కొమురయ్య, కారం సంపత్, శ్రీకాంత్ తదితర ముఖ్య కార్యకర్తలు 50 మంది, కార్మికులు 500 మంది, పాల్గొన్నారు.



## అత్యాచారం కేసులో చిక్కుకున్న పాక్ క్రికెటర్

పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీని అత్యాచారం ఆరోపణలపై గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అరెస్టు చేశారు. పాకిస్తాన్ షాహీన్స్ జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న అతన్ని ఆగస్టు 4, 2025న మాంచెస్టర్‌లో అరెస్టు చేసినట్లు పోలీసులు ఇమెయిల్ ద్వారా తెలిపారు. జులై 23, 2025న మాంచెస్టర్‌లో జరిగిన ఘటనపై ఫిర్యాదు అందినట్లు పోలీసులు పేర్కొన్నారు. హైదర్‌ను బెయిల్‌పై విడుదల చేసినప్పటికీ, విచారణ కొనసాగుతున్నందున అతని పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) విచారణ పూర్తయ్యే వరకు హైదర్‌ను సస్పెండ్ చేసింది, అతనికి చట్టపరమైన సహాయం అందిస్తామని తెలిపింది. 2020 సెప్టెంబర్ 1న మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌పై టీ20లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. నవంబర్ 2020లో జింబాబ్వేపై వన్డే అరంగేట్రం చేశాడు. 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 124.69 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులు, 3 అర్ధ సెంచరీలతో సహా, 2 వన్డేలలో 42 పరుగులు చేశాడు. 2022 టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌పై మెల్‌బోర్న్‌లో ఆడిన మ్యాచ్‌లో 2 పరుగులు చేసి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 82 పరుగులతో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. హైదర్ భారత క్రికెటర్ రోహిత్ శర్మను తన ఆదర్శంగా భావిస్తాడు. అతను పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, పెషావర్ జల్మీ, కరాచీ కింగ్స్‌లకు ఆడాడు, 2023లో ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్ డెర్బీషైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2015లో టేప్-బాల్ క్రికెట్‌తో కెరీర్ ప్రారంభించిన హైదర్, అల్ ఫైసల్ క్రికెట్ క్లబ్‌లో చేరాడు. 2020 అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడిన అతను, 2021లో పీఎస్‌ఎల్‌లో కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు సస్పెన్షన్‌కు గురయ్యాడు. పీసీబీ విచారణ పూర్తయ్యే వరకు అతను క్రికెట్ నుంచి దూరంగా ఉంటాడు, ఈ ఆరోపణలు అతని కెరీర్‌పై ప్రభావం చూపనున్నాయి.

## క్రిస్టియానో రొనాల్డో హ్యాట్రిక్‌తో సాకర్ మాయాజాలం



సాకర్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో మైదానంలో మెరుపు వేగంతో గోల్స్ సాధిస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాడు. సౌదీ అరేబియా క్లబ్ అల్ నస్రీ తరఫున గురువారం రియో అవే జట్టుపై చెలరేగిన ఈ ఫార్వర్డ్ ప్లేయర్, వరుసగా మూడు గోల్స్‌తో హ్యాట్రిక్ సాధించి అల్ నస్రీ విజయాన్ని ఖాయం చేశాడు. పెనాల్టీ కార్నర్‌ను రెప్పపాటులో గోల్‌పోస్ట్‌లోకి పంపి, తన అనుభవాన్ని, వేగాన్ని చాటుకున్నాడు. ఈ హ్యాట్రిక్‌తో అభిమానులు సంబరాల్లో మునిగిపోగా, రొనాల్డో గోల్స్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 2022 ఫిఫా వరల్డ్ కప్ తర్వాత అల్ నస్రీ రికార్డు ధరకు రొనాల్డోను దక్కించుకుంది. 2023లో క్లబ్‌లో చేరిన ఈ స్టార్, సౌదీ ప్రో లీగ్‌లో 93 గోల్స్‌తో సంచలనం సృష్టించాడు. మొదట రెండున్నరేళ్ల ఒప్పందంతో చేరిన రొనాల్డో కాంట్రాక్ట్‌ను క్లబ్ యాజమాన్యం 2027 వరకు పొడిగించింది. అతని అద్భుత ప్రదర్శనతో అల్ నస్రీ ఖ్యాతి, విజయాలు రెట్టింపయ్యాయి. ఈ హ్యాట్రిక్‌తో మరోసారి తన సాకర్ మాయాజాలాన్ని చాటిన రొనాల్డో, అభిమానులను ఉర్రూతలూగించాడు.

## అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్‌బై?

2026 ఐపీఎల్ సీజన్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ట్రేడింగ్‌పై చర్చలు ఊపందుకున్నాయి. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ జట్టును వీడనున్నట్లు వార్తలు వస్తుండగా, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా చెన్నై సూపర్ కింగ్స్‌ను వీడేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అశ్విన్ తనను రిలీజ్ చేయాలని సీఎస్‌కే మేనేజ్‌మెంట్‌ను కోరినట్లు తెలుస్తోంది, అయితే ఈ విషయంపై అశ్విన్ లేదా ఫ్రాంచైజీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2008లో ఐపీఎల్ తొలి ఎడిషన్ నుంచి చెన్నైతో ఆడిన అశ్విన్, 2015 వరకు సీఎస్‌కేలో కొనసాగాడు. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సూపర్ జెయింట్స్ జట్లకు ఆడి, 2024 మెగా వేలంలో రూ.9.75 కోట్లకు మళ్లీ చెన్నైలో చేరాడు. 2025 సీజన్‌లో 9 మ్యాచ్‌లలో 7 వికెట్లు మాత్రమే తీసి నిరాశపరిచాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌లో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అశ్విన్ ట్రేడింగ్ లేదా వేలంలోకి వెళ్లే నిర్ణయం పూర్తిగా సీఎస్‌కే ఫ్రాంచైజీ చేతుల్లోనే ఉంది.

## 17 ఏళ్లకే కెప్టెన్.. వరల్డ్ రికార్డు నమోదు!



టీమిండియాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి రికార్డుల గురించే ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చ జరిగింది. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన మరొక యువ కెప్టెన్ జాక్ వుకుసిక్ గురించి తెలుసుకుందాం. ఈ యువ క్రికెటర్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. టీనేజ్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడం అనేది ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం అనేది చాలా అరుదు. ఇప్పుడు జోక్ వుకుసిక్ అనే 17 ఏళ్ల యువ క్రికెటర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. జోక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రొయేషియా తరపున సైప్రస్‌పై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి ఈ రికార్డును సాధించాడు. 2022లో ఫ్రాన్స్ కెప్టెన్ నోమాన్ అమ్జాద్ (18 ఏళ్ల 24 రోజులు) పేరిట ఉన్న రికార్డును జోక్ బద్దలు కొట్టాడు. కొద్ది రోజుల క్రితం, వైభవ్ సూర్యవంశీ అనే 14 ఏళ్ల యువ క్రికెటర్ టీ20ల్లో అతి చిన్న వయసులో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. అదే విధంగా, జోక్ వుకుసిక్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాదు, టీ20లలో కూడా కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు క్రికెటర్‌గా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులో సెంచరీ సాధిస్తే, జోక్ వుకుసిక్ చిన్న వయసులో కెప్టెన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో కెప్టెన్సీ చేసిన రికార్డు గతంలో పాకిస్తాన్ ఆటగాడు తైమూర్ అలీ పేరిట ఉండేది. అతను 2009లో 17 ఏళ్ల 358 రోజుల వయసులో క్వెట్టా బియర్స్‌కు కెప్టెన్సీ చేశాడు. 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఆ రికార్డును జోక్ వుకుసిక్ బద్దలు కొట్టాడు. ఈ యువ క్రికెటర్ భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## మారని గుణమే "రాఖీ"

మా ముగ్గురు మొగోళ్ళ తోడ ఒక్కతే
పుట్టింది మా చెల్లె....
పుట్టింట్ల అన్నల మాటే తన మాటనేది....
ఆనాడు మా నలుగురి లొల్లి మా బాపుకి
వశపడకపోయేది...
చిన్నప్పుడు చెయ్యి పట్టుకొని కట్టమీద
నడిపించిన రోజులు...
బతుకమ్మ పండక్కి చెల్లె మొఖంల నవ్వు
కోసం ఊరంత పూల కోసం తిరిగిన
దినాలు మర్శిపోం...
చెల్లెను బల్లెకి తోల్కపోయి
కూసోపెట్టి గోడసాటుకుండీ చూసేది...
పగటించి చెల్లెతో ఆడిన పచ్చీసాట
ఇస్కల ఏర్కచ్చిన గవ్వలు...
దాని చెవి పోగులు...
ఎండి పట్టగొలుసులు...
చేతికి రెండు పసుపు రంగు గోట్లతో...
మేము పొలం కాడి కెళ్ళి
రాంగనే నోటి నిండా అన్నయ్యని
పిలుస్కుంట గల్మలకచ్చేది...
పెద్దన్నంటే జరంత భయమున్న మస్తు
పాముఠపడేది..
నడిపన్నంటే పానం ఇత్తది.
చిన్నన్న దగ్గర గావురం ఎక్కువుండేది.
రాఖీట్ల పండగత్తందంటే
వారం రోజులు సందే
నిద్ర పోకపోవు మా శెల్లె....
ఊళ్ళే దుకాణాల సుట్టే తిరిగేది...
అరచేతి ఎల్లుడే రాఖీలు..
నెమలీకలుంటే రాఖీలు.....
సిల్లర పైసలుండే తీరొక్క
రాఖీలు ఏరేరీ తెచ్చేది....
ముగ్గుర్ని సాపలో కూకోవెట్టి బొట్టు వెట్టి
రాఖీలు కట్టి కాళ్ళుమొక్కితే..
రక్తసంబంధం కండ్ల నీళ్ళు తీసేది...
నాకేంది నావోళ్ళురనే ధైర్యం బతుకును
నడిపించేది....
కానీ ఇయ్యాల గుట్టకొకరు
పుట్టకొకరన్నట్టున్నం....
బంధాల్ని బజార్ల పడేసే పైసలు...
ప్రేమల్ని దూరం చేసే కక్షల ముందు....
రాఖీలతో రంగులు మార్చవట్టిరీ...
రాఖీ అంటే మారని గుణం...
కలిసుండే బంధం....



తుమ్మల కల్పన రెడ్డి
9640462142

## భారత స్టార్ ఆటగాళ్లు టోర్నమెంట్‌కు దూరం

ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత జట్టు 2-2తో సిరీస్ సమం చేసి, 33 సెషన్లలో ఆధిపత్యం చెలాయించింది. అయితే, ఈ సిరీస్‌లో రాణించిన కొంతమంది స్టార్ ఆటగాళ్లు సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియా కప్ 2025 టీ20 టోర్నమెంట్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్ప్రీత్ బుమ్రా, మూడు టెస్టుల్లో 14 వికెట్లతో చెలరేగినా, టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉంది, ఎందుకంటే అతన్ని ముఖ్యమైన టెస్టు సిరీస్‌లకు పరిమితం చేస్తున్నారు. భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఐపీఎల్ 2025లో 650 పరుగులు, ఇంగ్లాండ్ సిరీస్‌లో 754 పరుగులతో అదరగొట్టినా, టీ20లో ఓపెనింగ్ స్థానంలో సంజూ శాంసన్, అభిషేక్ శర్మలు స్థిరపడటంతో అవకాశం కష్టమే. అంతేకాదు, దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కెప్టెన్‌గా ఎన్నిక కావడంతో గిల్ ఆసియా కప్‌కు దూరమవుతాడు. యశస్వి జైస్వాల్, ఐపీఎల్ 2025లో 559 పరుగులతో రాణించినా, దులీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్‌కు ఎన్నిక కావడంతో టోర్నమెంట్‌కు గైర్హాజరవుతాడు. కేఎల్ రాహుల్, 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత ఈ ఫార్మాట్‌లో అంతగా ఆడలేదు. ఐపీఎల్ 2025లో 539 పరుగులు చేసినా, సంజూ శాంసన్ ఫస్ట్-చాయిస్ వికెట్ కీపర్‌గా, ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మలు రిజర్వ్‌లుగా ఉండటం తో అతనికి చోటు దక్కడం కష్టం. రిషభ్ పంత్, ఇంగ్లాండ్ సిరీస్‌లో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమై, ఆసియా కప్‌కు కూడా అందుబాటులో ఉండకపోవచ్చు. ఐపీఎల్ 2025లో 269 పరుగులతో పేలవ ఫామ్, సంజూ శాంసన్ ఫస్ట్-చాయిస్ కీపర్‌గా ఉండటం అతని అవకాశాలను తగ్గిస్తోంది. గౌతం గంభీర్ శిక్షణలో యువ ఆటగాళ్లపై దృష్టి సారించిన భారత జట్టు, టీ20 విభాగంలో స్థిరత్వం కోసం ప్రయత్నిస్తోంది, దీంతో ఈ స్టార్ ఆటగాళ్లు ఆసియా కప్‌ను మిస్ కానున్నారు.




## డబ్ల్యూటీసీలో ఇంగ్లండ్ నాలుగో స్థానానికి పతనం

సొంతగడ్డపై భారత్ ఇచ్చిన షాక్ నుంచి ఇంగ్లండ్ కోలుకోలేకపోతోంది. అండర్సన్-సచిన్ ట్రోఫీలో భారత్ 2-2తో సిరీస్ సమం చేసి, అసాధారణ ప్రదర్శనతో ఇంగ్లండ్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఈ ఫలితంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో ఇంగ్లండ్ నాలుగో స్థానానికి పడిపోగా, భారత్ మూడో స్థానంలో కొనసాగుతోంది. ఐసీసీ డబ్ల్యూటీసీని టూ-టైర్ విధానంలో నిర్వహించాలని భావిస్తుండగా, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) దీనిని వ్యతిరేకిస్తోంది. ఈ విధానంలో భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ టాప్ గ్రూప్‌లో ఉండగా, ఇంగ్లండ్ బంగ్లాదేశ్, శ్రీలంక, జింబాబ్వే, వెస్టిండీస్‌తో రెండో గ్రూప్‌లో ఆడాల్సి వస్తుంది. ఇది జరిగితే తక్కువ స్థాయి జట్లతో ఆడటం వల్ల ఇంగ్లండ్ ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ముఖ్యంగా భారత్, ఆస్ట్రేలియాతో యాషెస్ వంటి సిరీస్‌లు ఆడలేకపోతే టెస్ట్ క్రికెట్ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ఈసీబీ చైర్మన్ రిచర్డ్ థాంప్సన్ స్పష్టం చేశారు.

## గాయంతో ఆసియా కప్‌కు రిషబ్ పంత్ దూరం

ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి.

### సిరాజ్ గాయపడకుండా కాపాడుకోవాలి

ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించి.. బుమ్రా లేకపోయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు.

# దటీజ్ తుమ్మల



## ఖమ్మంలో ప్రధాన రహదారుల విస్తరణ వేగవంతం

- రాజకీయ స్వలాభం, ఓటు బ్యాంకు భయంతోనే నాటి పాలకుల తాత్సారం
- మైనారిటీ ఓట్ల కోసం స్టేషన్ రోడ్డు విస్తరణను తొక్కిపట్టిన పువ్వాడ అజయ్
- అభివృద్ధే తారక మంత్రంగా నేడు మంత్రి తుమ్మల ముందడుగు
- స్టేషన్ రోడ్, పీఎస్‌ఆర్ రోడ్డు, చెరువు బజార్ రోడ్లకు మహర్దశ

రాజకీయ స్వలాభం కోసమే రాజకీయాలు చేస్తే ఆ మనుగడ ఎన్నాళ్ళు..? కేవలం ఓట్ల కోసమే అడుగులు వేస్తే ఆ ప్రాభవం ఎంత కాలం..? పదవి చేతిలో ఉన్నప్పుడు స్వ ప్రయోజనాలే ఎజెండాగా మలచుకున్న నాయకులు ఎందరో రాజకీయ చదరంగంలో కిందికి పడిపోయి కాలగర్భంలో కలిసిపోయారు.. పదవిని కిరీటంలా కాకుండా బాధ్యతగా మోసిన నేతలు దశాబ్దాలు గడిచినా జనం నాలుకలపై ఇంకా మెదలాడుతూనే ఉన్నారు.. ఇందుకు ఖమ్మంలో ప్రధాన రోడ్ల విస్తరణ వ్యవహారమే ఓ మచ్చుతునక.. ఖమ్మం ఎమ్మెల్యేగా తుమ్మల నాగేశ్వరరావు ఓ బాధ్యత గల మంత్రిగా ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు.. దశాబ్దాలుగా నలుగుతున్న రోడ్ల విస్తరణను జంకు, బొంకూ లేకుండా భుజానికెత్తున్నారు.. ఫలితంగా కుంచించుకుపోయిన రైల్వే స్టేషన్ రోడ్డు, పీఎస్‌ఆర్ రోడ్డు, చెరువు బజార్ రోడ్లకు మహర్దశ పట్టింది.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి(జనం సాక్షి) : కులం, మతం ప్రాతిపదికన రాజకీయాలు చేస్తే అవి తాత్కాలికమే అని నిరూపితమైంది. ఓ మతానికి చెందిన ఓటర్లను మచ్చిక చేసుకుని బుట్టలో వేసుకునేందుకు గతంలో ఖమ్మం ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా పని చేసిన పువ్వాడ అజయ్ కుమార్ తన పేరు చివరన "ఖాన్" అనే పదాన్ని చేర్చుకున్నారు. ఇఫ్తార్ విందులు, వినోదాల సమయంలో "అజయ్ ఖాన్"గా తనను తాను పరిచయం చేసుకున్నారు. అయినా ఏం లాభం.? ఆ వర్గం ఓట్లను మాత్రం పెద్దగా ప్రభావితం చేయలేకపోయారు. ఈ ప్రాతిపదికనే, కేవలం ఈ స్వప్రయోజనం కోసమే ఖమ్మం స్టేషన్ రోడ్డు విస్తరణ వ్యవహారాన్ని తుంగలో తొక్కేశారు. ఇదొక్కటే కాదు.. కుంచించుకుపోయి భారీ వాహనాల రాకపోకలతో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్యను ఎదుర్కొంటున్న పీఎస్‌ఆర్ రోడ్డు విస్తరణను సైతం గాలికొదిలేశారు. ఇలా ఎన్నో ప్రధాన రహదారుల విస్తరణ ప్రతిపాదనను తన ఓట్ బ్యాంకు, స్వప్రయోజన రాజకీయాలకు బలి చేసి ఖమ్మం నగర అభివృద్ధిని కాలి కింద తొక్కారు. ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయి గతంలో కాలగర్భంలో కలిసిపోయిన ఎందరో నాయకుల జాబితాలో చేరిపోయారు.

### అభివృద్ధే తుమ్మల మంత్రం..

రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లా పేరు చెప్పగానే తుమ్మల పేరే గుర్తుకొస్తుందనడంతో అతిశయోక్తి లేనేలేదు. అందుకే నాలుగు దశాబ్దాల పైచిలుకు అనుభవం గడించినా ఇంకా రాజకీయాల్లో చెక్కు చెదరని స్థానాన్ని పదిలం చేసుకున్నారు. స్వ ప్రయోజనాలకు, బంధుప్రీతికి తావులేకుండా కేవలం అభివృద్దే తన మంత్రంగా ఆయన పని చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. సత్తుపల్లిలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి పాలేరుతో పాటు జిల్లా కేంద్రమైన ఖమ్మంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి పిల్ల చేష్టలు చేస్తున్న నాయకుల హడావుడి చూసి తనలో తాను నవ్వుకున్నారే తప్ప ఏనాడూ ఉలిక్కిపడలేదు. అది తుమ్మల హుందాతనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. వ్యక్తిగత పనులకు తుమ్మల ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది లేదు. అభివృద్ధి పనుల విషయంలో ఎంతటి వ్యక్తులు వచ్చినా వెనక్కి తగ్గింది లేదు. ఈ ముక్కుసూటి తనమే ఆయన నేటికీ రాజకీయాల్లో కొనసాగడానికి కావాల్సిన ఆక్సిజన్‌ను అందించింది. ఎన్నో ఏళ్లుగా రాజకీయ అవసరాల కోసం కొందరు నాయకులు వెనక్కి నెట్టిన ఖమ్మంలోని ప్రధాన రోడ్ల అభివృద్ధిని తుమ్మల కార్యదీక్షతో భుజాన వేసుకున్నారు. ఫలితంగా నేడు రైల్వే స్టేషన్ రోడ్డు, పీఎస్‌ఆర్ రోడ్డు, చెరువు బజార్ రోడ్లకు మహర్దశ పట్టింది. గతంలో స్వార్థపూరిత రాజకీయాలు చేసిన నాయకులకు మచ్చలేని రాజకీయాలు చేస్తున్న తుమ్మలకు మధ్య తేడాను ఈ రోడ్ల విస్తరణ వ్యవహారమే తేటతెల్లం చేస్తుంది.







# కార్మికుల సంక్షేమమే ధ్యేయం



## కిర్బీ పరిశ్రమలో సిఐటియు గెలుపు

### యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు

**పటాన్చెరు ఆగస్టు 8 (జనంసాక్షి) :** కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఐటియు ను కిర్బీ పరిశ్రమ కార్మికులు వరుసగా నాలుగో సారి తిరిగి గెలిపించుకున్నారని ఇది కార్మిక విజయమని కిర్బీ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అన్నారు. పటాన్చెరు మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడ లో గల కిర్బీ పరిశ్రమలో గురువారం జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు నాలుగోసారి విజయ దుందుభి మోగించింది. సిఐటియు తరపున సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు,బిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు బరిలో నిలిచారు. పరిశ్రమలో మొత్తము 578 ఓట్లకు గాను 576 ఓట్లు పోలవగా 2 ఓట్లు చెల్లలేవు, సీఐటీయూ కి 295, బిఆర్టీయూ కూటమికి 281 ఓట్లు రాగా 14 ఓట్ల తేడాతో బిఆర్టియూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుపై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు విజయం సాధించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో కార్మికులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ సిఐటియు గెలుపుతో కార్మికుల జీవితాలు బాగుపడతాయని నమ్మిన కార్మికులు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు సాధించేందుకు ఈ గెలుపు దోహదపడుతుందని అన్నారు. సిఐటియుతోనే కార్మికులకు రక్షణ ఉంటుందన్నారు.కార్మికులకు ఇచ్చిన హామీలన్నిటిని రాబోయే రోజుల్లో నెరవేర్చే విధంగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్ని యూనియన్లు కూటములుగా ఏర్పడిన, ఎన్ని ఎత్తులు వేసినప్పటికీ ఎర్రజెండాదే విజయన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కే రాజయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు పి మల్లేశం పాశమైలారం పారిశ్రామిక వాడ క్లస్టర్ కన్వీనర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మానిక్, పి. పాండురంగ రెడ్డి, కిర్బీ యూనియన్ ప్రధాన కార్యదర్శి వివిఎస్ రాజు, యూనియన్ నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, లకన్, జైపాల్, సోమన్న, ప్రవీణ్, శంకర్, బిలాల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అలీబాబా.. 40 దొంగలు

- కెసిఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది
- అప్పులు చేసి దోచుకోవడంలో అందవేసిన చేయి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 8 (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమిషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకు ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటు-ందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు- సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఎలా పంచాలో కూడా తెలియదని ఆక్షేపించారు. నేను ఎలాంటి వాడినో కేసీఆర్, హరీష్ రావుని అడిగి తెలుసుకోవాలంటూ ప్రభాకర్ రెడ్డికి సూచించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి.. నీవు మగాడవయితే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డిది నా స్థాయి కాదన్నారు. కొన్ని విషయాల్లో ఎమోషనల్ కావ్వడం నా బలహీనత అని తెలిపారు. ప్రజల సమస్య వింటే వాళ్ళ కంటే ముందు నాకే ఏడుపు వస్తుందన్నారు. నా చుట్టూ పేదలు ఉంటారని.. నా వద్దకు క్యాన్సర్ పేషెంట్లు- సైతం వస్తారని చెప్పారు. నేనేమైనా ప్యాకేజీల లీడర్ నా అంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా జగ్గారెడ్డి సూటిగా ప్రశ్నించారు. నేనేమి బీ ఫారంలు కొనుకొని రాలేదని వ్యంగ్యంగా అన్నారు. దొంగతనాలు మీరు చేసి.. మాపై నిందలు వేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా ప్రైవేట్ కంపెనీనా? అని వారిని నిలదీశారు. ఇసుక దందాలలో మీరు సంపాదించింది ఎంత? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భూములు, చెరువులు కబ్జా చేసింది బీఆర్ఎస్ నాయకులేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# వరుస సెలవులతో గ్రామాలకు జనాలు

- ఆర్టీసీ బస్టాండ్లలో పడిగాపులు



**హైదరాబాద్, ఆగస్ట్8 (జనంసాక్షి)** : ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు- చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం, ఆగస్ట్8 (జనంసాక్షి)** : సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు



**ఖమ్మం (జనం సాక్షి)** : సోదర సోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో భారీ పెట్టుబడులు

- రూ.562 కోట్లతో తోషిబా విద్యుత్ పరికరాల యూనిట్లు ప్రారంభం
- మరో యూనిట్‌కు భూమి పూజ చేశారు
- రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు
- యంగ్ ఇండియా పాలసి - యువత భవిష్యత్తుకు బలమైన పునాది
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- పరిశ్రమలలో నూతన ఉద్యోగాల కల్పన : మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 8 (జనం సాక్షి)** : రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని రూ.562 కోట్లతో తోషిబా విద్యుత్ పరికరాల రెండు యూనిట్లను ప్రారంభించి, మరో యూనిట్‌కు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తోషిబా విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమలో ప్రారంభించిన ఈ యూనిట్ల ద్వారా 400 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారిందని 2024 -25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే అన్నారు. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయన్నారు. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 2025 ఏప్రిల్ మాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన సందర్భంగా చేసుకున్న అవగాహన ప్రకారం కొత్త ప్లాంట్ ప్రారంభించడం జరిగిందన్నారు.రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందని తెలిపారు . బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నామని అన్నారు. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలసీ పర్ఫామెన్స్‌లో తెలంగాణ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, సంగారెడ్డికి రైసింగ్ కారిడార్‌గా రుద్రారం మారుతుందని చెప్పారు.దీర్ఘకాలిక సంబంధాల బలోపేతమే లక్షంగా తెలంగాణతో భారీగా పెట్టుబడులు రాబడుతున్నామన్నారు.గ్రీన్ ఎనర్జీ సెక్టర్ కు ప్రోత్సాహం అందిస్తున్నామని..తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ కంపెనీలు ఉత్సాహంగా ఉన్నాయన్నారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగానే విద్యుత్ పరికరాల తయారీ కంపెనీలు ఉండాలని ఆకాంక్షించారు.తోషిబా ఈ విషయంలో ముందు వరసలో ఉందన్నారు. స్కిల్ ఇండియా యూనివర్సిటీ , డీట్ లాంటి నూతన ఉద్యోగ ,ఉపాధి కేంద్రాలను ప్రారంభించాం అని తొషిభ కంపెనీ జపాన్ బుల్లెట్ ట్రైన్ కంటే ఫాస్ట్ గా వస్తువులు తయారీ చేస్తుందనీ వివరించారు. టెక్నాలజీ లో తోషిబా ఒక ప్రత్యేకమైనదన్నారు. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... పరిశ్రమలో నూతన ఉద్యోగాల కల్పన ద్వారా.. కార్మికుల జీవితాల్లో వెలుగులు పంచాలన్నదే తన సంకల్పం అన్నారు. తోసిబాలో ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారని, తద్వారా కార్మికులకు శ్రమ తగ్గుతుందని చెప్పారు.ఈ ప్రాంతానికి పారిశ్రామిక అభివృద్ధికి మరిన్ని పెట్టుబడులకు దారితీయనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్, డెవలప్మెంట్ మంత్రి కయోకో హోకుగో ,తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హీరోషి కానేట, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, సంబంధిర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తోషిబా పరిశ్రమ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి కేసులో ఇద్దరు కెజిహెచ్ డాక్టర్లు

## తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు

**హైదరాబాద్, ఆగస్ట్ 8 (జనంసాక్షి)** : 'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ- ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



# గ్రేటర్‌లో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్

- ఇప్పటి వరకు 8583 మరమ్మతులు
- వాహనదారులకు ఇబ్బంది లేకుండా సురక్షిత రోడ్లలను మార్చడమే లక్ష్యంగా రోడ్ సేఫ్టీ
- కమీషనర్ ఆర్ వి కర్ణన్

**హైదరాబాద్, ఆగస్టు 08 (జనంసాక్షి)** : వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే రోడ్డుపై ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ప్రయాణం చేసుకునే విధంగా రోడ్డు పై ఏర్పడిన గుంతలు (పాట్ హెూల్స్), క్యాచ్ పిట్స్ మరమ్మత్తులు, సెంట్రల్ మీడియన్ చిన్న పనులపై జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఇప్పటి వరకు గురించిన 11,642 కు గాను కు గాను,8583 మరమ్మతులు పూర్తి చేసారు. నేపథ్యంలో శుక్రవారం 423 క్యాచ్ పిట్స్ మరమ్మతులు చేయగా క్యాచ్ పిట్స్ కవర్ రీప్లేస్మెంట్ 225 చేశారు. 3 లోకేష్ లలో సెంట్రల్ మీడియం ను మరమ్మతులు చేసినట్లు సి ఈ సహదేవ్ రత్నాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ప్రజల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. రోడ్లను సురక్షితంగా మార్చడమే లక్ష్యంగా రోడ్డు సేఫ్టీ ఈ చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీలో గంజాయిని విక్రయించింది వైద్య విద్యార్థులే..

- మెడిసిటీ వైద్యకళశాల కేసులో కొత్త కోణం

ఈగల్ పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్‌లో మెడిసిటీ వైద్య విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు గురువారం పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ టెస్టులో గంజాయి పాజిటివ్ వచ్చిన పలువురు విద్యార్థుల్ని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏఎన్‌బీ అధికారులకు మరిన్ని విషయాలు తెలిశాయి. సీనియర్ విద్యార్థులే జూనియర్లకు గంజాయి అలవాటు చేశారని, వారే వాటిని విక్రయించినట్లు గుర్తించారు. వైద్య విద్యార్థులకు గంజాయి విక్రయించిన డ్రగ్ పెడ్లర్ బొల్లారానికి చెందిన హరాఫత్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు అలీఖాన్ బీదర్‌కు చెందిన జరీనా బాను నుంచి గంజాయిని కొనుగోలు చేసి.. వైద్య విద్యార్థులకు అమ్ముతున్నట్లు పోలీసులు చెప్పారు.

# హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో సుప్రీంకోర్టు వెనక్కి

- ఉత్తర్వులను ఉప సంహరించుకున్న అత్యున్నత ధర్మాసనం

## సుప్రీం తీర్పుతో విభేదించిన హైకోర్టు జడ్జీలు

ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది.సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు. అంతకుముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు.

ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రిట్కైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# సేంద్రియ ఎరువులపై అనాసక్తి

- రసాయన వాడకాలతో భూసారానికి ముప్పు

**వరంగల్, ఆగస్ట్ 8 (జనంసాక్షి)** : సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశించిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుంది.పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370